Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

సంపుటి: 4 సంచిక: 103
పేజీలు - 8 వెల- రూ 5:00
తెలంగాణ జాతీయ దినపత్రిక
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

బుధవారం 04, అక్టోబర్-2023

**అవినీతి కారణంగానే కెసిఆర్‌ను దూరం పెట్టా**



3లో..

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

# అభివృద్ధి నమూనాలో గజ్వేల్ టాప్



- కెసిఆర్ దూరదృష్టితో మారిన రూపురేఖలు
- సిద్దిపేట, గజ్వేల్‌లకు రైలుకూత పెట్టింది
- పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి హరీష్ రావు

సిద్దిపేట,అక్టోబర్3 : అభివృదద్ఇ నమూనాలో గజ్వేల్ ఒక ప్రయోగ శాలగా మారిందని..నియోజక వర్గాన్ని ప్రజలు గర్వించే స్థాయికి సీఎం కేసీఆర్ తీసుకెళ్లారని మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. గజ్వేల్ పట్టణంలో 34 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన 100 పడకలతో కూడిన అధునాతన మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి హరీష్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జెడ్పీ చైర్మన్ రోజాశర్మ, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ...ఈ రోజు గజ్వేల్‌కు రైలు రాబోతుంది. గజ్వేల్ నియోజకవర్గంలో సుమారు 530 కోట్ల రూపాయల పనులను ప్రారంభించుకున్నాం. గజ్వేల్ పట్టణంలో 100 పడకల నుంచి 350 పడకల ఆస్పత్రి తెచ్చుకున్నాం. మిగతా 2లో..



## 21న యూకెలో బతుకమ్మ వేడుకలు

### పోస్టర్‌ను ఆవిష్కరించిన కవిత

హైదరాబాద్,అక్టోబర్3 : భారత్ జాగృతి ఆధ్వర్యంలో ఈనెల 21న యూకేలో బతుకమ్మ వేడుకల ను నిర్వహించబోతున్నట్లు జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. ఈమేరకు పోస్టర్‌ను మంగళవారం వేడుకల పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. గత అనేక సంవ త్సరాలుగా భారత్ జాగృతి ఆధ్వర్యంలో వివిధ దేశాల్లో బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. అందులో భాగంగా ప్రతి ఏటా భారత్ జాగృతి యూకే విభాగం ఆ దేశంలో మెగా బతుకమ్మ పేరిట వేడుకలు నిర్వహిస్తున్నది. 21న నిర్వహించబోయే వేడుకలకు పెద్ద ఎత్తున తెలంగాణ వారితోపాటు, ప్రవాసీ భారతీయులు పాల్గొం టారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. బతుకమ్మకు అంతర్జాతీయంగా గుర్తింపు తేవడంలో విదేశాల్లో ఉన్నటువంటి భారత్ జాగృతి కార్యకర్తలు విశేషంగా కృషి చేశారని తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు పండగలకు వివిధ దేశాల్లో ప్రాచుర్యం కలగడం సంతోషంగా ఉందని తెలిపారు. బతుకమ్మ వేడుకలకు హాజరయ్యే మహిళలకు ఉచితంగా చేనేత చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించిన భారత జాగృతి యూకే విభాగాన్ని కల్వకుంట్ల కవిత అభినందించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జాగృతి యూకే అధ్యక్షుడు బల్మూరి సుమన్, టీ ఎస్ ఫుడ్స్ చైర్మన్ అండ్ భారత్ జాగృతి వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ సాగర, భారత్ జాగృతి జనరల్ సెక్రెటరీ నవీన్ ఆచారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారత్- కెనడాల మధ్య వివాదంపై

## భారత్ కఠిన నిర్ణయం

### దౌత్యవేత్తలను ఉపసంహరించుకోవాలని కెనడాకు భారత్ హెచ్చరిక!



న్యూఢిల్లీ,అక్టోబర్3 : భారత్- కెనడాల మధ్య దౌత్యపరమైన వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో భారత్ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కఠినమైన వైఖరిని తీసుకున్న భారత్.. కెనడా తన 41 మంది దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించాలని కోరింది. అక్టోబర్ 10లోగా 41 మంది దౌత్యవేత్తలను రీకాల్ చేయాలని కెనడాను భారత్ కోరినట్లు ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొంది. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రకటన తర్వాత రెండు దేశాల మధ్య వివాదం వెలుగులోకి వచ్చింది. ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వం ప్రమేయం ఉందని ఆరోపిస్తూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో గత వారం ఒక ప్రకటన ఇచ్చారు. అయితే, భారతదేశం ఈ వాదనలను పూర్తిగా తిరస్కరించింది, వాటిని అసంబద్ధంగా పేర్కొంది. రాజకీయ దురుద్దేశంతో కెనడా ఈ ఆరోపణలు చేసినట్లు ఖండించింది. అక్టోబర్ 10 తర్వాత దేశం విడిచి వెళ్లాల్సిందిగా కోరిన కెనడా దౌత్యవేత్తల అధికారాలను రద్దు చేస్తామని మిగతా 2లో..

## సీఎం కేసీఆర్ అబద్ధాల కోరు

### నిజామాబాద్ సభలో ఈటెల విమర్శలు



నిజామాబాద్,అక్టోబర్3 : తెలంగాణలో సీఎం కేసీఆర్ అబద్ధాల కోరు అయితే.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హామీని నిలబెట్టు కునే నేత అని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ వ్యాఖ్యా నించారు. నిజామాబాద్ సభలో బీజేపీ నేత ఈటెల రాజేందర్ మాట్లా డుతూ..ఎన్నికలు రాగానే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తాం అంటున్నారు. పదేళ్లుగా ఇవ్వని వారు ఇప్పుడు దొంగ ప్రొసీడింగ్స్ ఇస్తున్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే పేదల సొంతింటి కల నెరవేరుస్తాం. ప్రతీ ఇంట్లో ఇద్దరు వృద్ధులకు పెన్షన్లు ఇస్తాం. వేలాదిమంది గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ పాలసీ అమలు చేస్తాం. మోదీ ప్రభుత్వం ఇచ్చిన డబ్బులతో పథకాలు పెట్టి అబద్ధాలు చెబుతున్నారు. కేసీఆర్ 1.65లక్షల అప్పు తెలంగాణకు మిగిలించాడు తప్ప రాష్ట్రానికి ఏమీ ఇవ్వలేదు. డబ్బులొస్తాయి.. తీసుకోండి.. ఓటు మాత్రం మాకే వేయండని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



- థర్మల్ పవర్‌తో తెలంగాణకు మరింత విద్యుత్
- మనోహరాబాద్-సిద్దిపేట రైల్వేలైన్, సిద్దిపేట-సికింద్రాబాద్ రైలుకు పచ్చ జెండా
- పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోడీ శంకుస్థాపన

నిజామాబాద్,అక్టోబర్3 : తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన జనగర్జన సభలో మోదీ ప్రసంగించారు. తెలంగాణలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్‌లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఆస్పత్రులు, రైల్వేలైన్లు నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో 4 వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి రానుంది. పవర్ ప్లాంట్‌తో తెలంగాణలో ఎంతో మార్పు రానుంది. పెద్దపల్లి పవర్ ప్లాంట్‌ను శరవేగంగా మిగతా 2లో..





## పసుపు బోర్డు ఇవ్వగానే ఓటెయ్యొద్దు

### అభివృద్ధి అంటేనే బిఆర్ఎస్..కెసిఆర్
### అదో మతపిచ్చి పార్టీ..దాన్ని నమ్మొద్దు
### ప్రజలకు మంత్రి కెటిఆర్ హెచ్చరిక

జగిత్యాల,అక్టోబర్ 03 (ప్రజా మంటలు) : పసుపు బోర్డు ఇచ్చామని మాకు ఓటు వేయాలని బీజేపోళ్లు అంటున్నారని, పొరపాటున కూడా బీజేపీకి ఓటు వేయొద్దు అని మంత్రి కేటీఆర్ సూచించారు. అది దొంగ పార్టీ. మతపిచ్చి పార్టీ. హిందూ ముస్లిం పంచాయితీలు తప్పా.. ఇంకో పథకం, పనికొచ్చే పని చేయడం లేదు. ప్రజల కోసం, పేదల కోసం ఆలోచించడం లేదంటూ మండిపడ్డారు. మతం పేరు మీద చిచ్చుపెట్టడం.. నాలుగు ఓట్లు డబ్బాల వేసుకోవడం తప్ప మోదీ ఏం చేసిండు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిండు.. ఇప్పటి వరకు 9 ఏండ్లలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. 2 కోట్ల ఉద్యోగాలని మిగతా 3లో..

## పామాయిల్ సాగులో తెలంగాణ దేశంలోనే నంబర్‌వన్

మిగతా 2లో..



## ప్రజానాడి



## ఓటుకు నోటు కేసులో రేవంత్‌కు చుక్కెదురు

- విచారణకు నిరాకరించిన సుప్రీం ధర్మాసనం
- తిరిగి హైకోర్టుకు చేరిన కేసు వ్యవహారం మిగతా 2లో..



# ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో కంపించిన భూమి

### 6.2 తీవ్రతతో సంభవించిన భూకంపం

న్యూఢిల్లీ,అక్టోబర్3 : ఉత్తరభారతాన్ని భూ ప్రకంపనలు వణికించాయి. ఢిల్లీ పరిసర ప్రాంతాలు వణికిపోయాయి.. భూకంపం బలమైన ప్రకంపనలను అనుభవించారని మీకు తెలియజేద్దాం, అయితే కార్యాలయాలలో కూడా ఫ్యాన్లు, లైట్లు వణుకుతున్నట్లు కనిపించాయి. ఢిల్లీతో పాటు హర్యానా,ఉత్తరప్రదేశ్.పంజాబ్‌లో కూడా భూమి కంపించింది. చాలామంది జనం భయంతో పరుగులు పెట్టారు. నేపాల్‌లో 6.2 తీవ్రతతో సంభవించిన భూకంపం తర్వాత మంగళవారం ఢిల్లీ , ఎన్‌సిఆర్ ప్రాంతంలో బలమైన ప్రకంపనలు సంభవించాయి.

మధ్యాహ్నం 2.20 గంటలకు 4.2 తీవ్రతతో మొదటి భూకంపం సంభవించిన తరువాత, దేశంలో వేగంగా సంభవించిన రెండవ భూకంపం ఇది. భూకంప బలమైన ప్రకంపనలను అనుభవించారు, అయితే కార్యాలయాలలో కూడా ఫ్యాన్లు, లైట్లు వణుకుతున్నట్లు కనిపించాయి. నోయిడాలో 10 నుంచి 15 సెకన్ల పాటు నిరంతరంగా భూకంపం సంభవించింది. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో, బరేలీలో కూడా భూకంపం సంభవించింది. నెదర్లాండ్స్‌కు చెందిన ఫ్రాంక్ హూగర్‌బీట్స్ అనే శాస్త్రవేత్త సోమవారం (అక్టోబర్ 2) పాకిస్థాన్‌లో భూకంపం సంభవించవచ్చని అంచనా వేసినప్పటికీ.. భారతదేశంలో ప్రకంపనలు రావడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

ఈ సంవత్సరం ప్రారంభంలో టర్కీ, సిరియాలో వచ్చిన భూ ప్రకంపనలను ఫ్రాంక్ హూగర్‌బీట్స్ ముందే అంచనా వేశారు. భూకంప కోణం నుండి చాలా సున్నితంగా ఉండే జోన్-5లో ఢిల్లీ పరిగణించబడుతుంది. భూకంపం రావడంతో ఇళ్ల నుంచి జనం భయంతో పరుగులు పెట్టారు. సౌత్ ఢిల్లీలోని ఓ కాలేజీకి చెందిన విద్యార్థి క్లాస్ బ్లాక్ బోర్డ్ పగిలిపోయిందని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఢిల్లీలో కూడా బలమైన భూకంపం వచ్చినట్లు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. మీరందరూ క్షేమంగా ఉన్నారని ఆశిస్తున్నాను.

## బీఆర్ఎస్‌కే మరోసారి అవకాశం ఇవ్వండి

### కేసీఆర్ ప్రభుత్వంపై ఓవైసీ ప్రశంసలు



హైదరాబాద్,అక్టోబర్3 : పాతబస్తీ.. ఒకప్పుడు ఈ పేరు వినడానికి.. ఇక్కడికి పోలీసులు రావడానికి భయపడేవారు. కానీ అలాంటి పాతబస్తీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలతో ఏకంగా ఐటీ టవర్స్ నిర్మించి.. అభివృద్ధికి బాట వేసింది. పాతబస్తీలోని సమస్యలకు పరిష్కారం దిశగా.. అక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. ఇటీవల జరిగిన ఐటీ టవర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ.. రాష్ట్ర ప్రభుత్వంపై కీలక మిగతా 2లో..

# జిల్లాలో బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు




కరీమాబాద్,అక్టోబర్3 : సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీ రామరక్ష అని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. మంగళవారం వరంగల్‌లోని 44వ డివిజన్‌లో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చెవ్వ శివరామకృష్ణతో పాటు దాదాపు 500మంది ఎమ్మెల్యే అరూరి రమేశ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేశ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. యువత స్వచ్ఛందంగా పార్టీలోకి వస్తున్నారని పేర్కొన్నారు.ఎవరెన్ని కుట్రలు చేసినా తెలంగాణలో బీఆర్ఎస్‌కు ఎదురులేదన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారని ప్రశంసించారు. బీఆర్ఎస్ పార్టీలోనే కార్యకర్తలకు సరైన గుర్తింపు ఉంటుందని, పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కొత్త, పాత అనే తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లగొండ,అక్టోబర్3 : జిల్లాలో బీఆర్ ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగు తూనే ఉంది. తాజాగా మిర్యాలగూడ నియోజకవర్గం వేములపల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మూడోసారి బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిలో పుట్టల మధు, నెమ్మది రజిని.నాకేరెకంటి. కిరణ్.దైద ధర్మయ్య. (కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ ). పూట్టల ఎల్లమ్మ. పుట్టల సుమ ంత్. దైద జానయ్య. పుట్టల వేణు, గుడుగుంట్ల విజయ్, పెదమామ్. మహేష్, వడ్డే చంటి. పుట్టల వెంకటమ్మ, మోటం కనకయ్య, పుట్టల మధు, నాగవెల్లి యాదగిరి మచ్చ సైదులు. తదితరులు ఉన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి, జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, వేములపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్ మాడ్గులపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సమైక్య పాలనలో అభివృద్ధి కుంటుపడింది

## బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్,అక్టోబర్3 : కరీంనగర్ నగరంలోని రోడ్లన్నీ తళతళలాడన్నదే తన ధ్యేయమనీ, గుంతలు లేని రోడ్లు పై ప్రయాణ సాఫీగా సాగాలన్నదే తన అభిమతమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. 3వ డివిజన్ కిసాన్ నగర్‌లో మంత్రి మంగళవారం పర్యటించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. అనంతరం స్థానిక నాకా చౌరస్తాలో బీటీ రోడ్డు మరమ్మతు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సమైక్య పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, దీంతో నగరంలోని రోడ్లన్నీ గుంతలమయమై డ్రైనేజీలు దుర్గంధాన్ని వెదజల్లేవన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత సీఎం కేసీఆర్ సహకారంతో వందలాది కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చి కరీంనగర్ ను గొప్ప నగరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇప్పటికే నగరంలో 240 కిలోమీటర్ల సీసీ,బీటీ రోడ్లను నిర్మించామని, మరో 147 కిలోమీటర్ల రోడ్ల పనులు పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. మరో నెల రోజుల్లో ఈ పనులన్నింటిని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల వేళ మేము పోటీ చేస్తామంటూ ప్రతిపక్ష పార్టీల నుంచి పుస్తెలు కాజేసే వారు..భూములను కబ్జా చేసేవారు..30 కి పైగా జైలు కేసులున్న వారు ముందుకువస్తున్నారని, అలాంటి వారిని నమ్మితే మన బతుకును అధోగతి పాలు చేస్తారు. అలాంటి వారిపట్ల జాగ్రత్త అంటూ హెచ్చరించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్నికల వేళలో తప్ప ఇతర సమయంలో కనిపించరని వారిది అధికార యావేతప్పా ప్రజసేవ పై శ్రద్ధ లేదని విమర్శించారు. అలాంటి నాయకులను నమ్మి అధికారం కట్టబెడితే వారు మన సంపదను దోచుకుని తెలంగాణను మళ్లీ గుడ్డిదీపం చేసే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. కరీంనగర్ ఎవరి వల్ల అభివృద్ధి చెందిందో ఆలోచన చేయాలన్నారు.

# ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



హైదరాబాద్, అక్టోబర్ 3 : బీఆర్ఎస్‌లోకి వలసలు వెల్లువలా కొనసాగుతూనే ఉన్నాయి. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారు. తాజాగా జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో సోమవారం బీఅర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం ఉంటుందని, బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుర్నాల రవి, కోతి ప్రవీణ్ గౌడ్, గూడూరు వెంకటేశ్వర్లు, బీసు వెంకటేశ్వర్లు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరికలు

నల్లగొండ,అక్టోబర్3 : నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కుమ్మరి కులస్తులు 50 కుటుంబాలు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కత్తుల భిక్షం, మేడి యాదగిరి, మేడి చిన్న భిక్షం, మేడి గుండు రాములు, ఇంద్రకంటి ఈశ్వర్, పాలె యాదయ్య, లింగాల ముత్తయ్య, పాల రమేష్, మేడి వాసు, రామలింగయ్య, మేడి అశోక్, గుండు శంకర్, తీగల బాలస్వామి ఉన్నారు. అంతకు ముందు ఎల్లారెడ్డిగూడెం ఎస్సీ కాలనీలోని చిన్న మేడి వారి ఎల్లమ్మ గుడి, హైస్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే డాక్టరేట్ సాధించిన గ్రామానికి చెందిన గాదె వంశీధర్‌ను సత్కరించారు.గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత, చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ కొండూరుశంకర్,కోపరేటివ్‌బ్యాంక్‌చైర్మన్ రేగటి నారాయణరెడ్డి, వార్డు మెంబర్లు, పాల్గొన్నారు.

# తెలంగాణకు బిఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష

## పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పిన ఎమ్మెల్యే

వరంగల్,అక్టోబర్3 : సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీ రామరక్ష అని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. మంగళవారం వరంగల్‌లోని 44వ డివిజన్‌లో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చెవ్వ శివరామకృష్ణతో పాటు దాదాపు 500మంది ఎమ్మెల్యే అరూరి రమేశ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేశ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. యువత స్వచ్ఛందంగా పార్టీలోకి వస్తున్నారని పేర్కొన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా తెలంగాణలో బీఆర్ఎస్‌కు ఎదురులేదన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారని ప్రశంసించారు. బీఆర్ఎస్ పార్టీలోనే కార్యకర్తలకు సరైన గుర్తింపు ఉంటుందని, పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కొత్త, పాత అనే తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పామాయిల్ సాగులో తెలంగాణ దేశంలోనే నంబర్‌వన్

## వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

జోగుళాంబ గద్వాల,అక్టోబర్3 : వెనుకబడిన ప్రాంతంలో ప్రతిష్టాత్మ కమైన ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తూ సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలంలోని విజయవర్ధనే ఆయిల్ మిల్లు ప్రాంగణంలో రూ.200 కోట్లతో రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ సంస్థ నిర్మిస్తున్న పామాయిల్ కర్మాగార పనులకు మంగళవారం మంత్రి నిరంజన్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఇక్కడ వేరుశనగ, పొద్దుతిరుగుడు పంటలు పండడంతో 2003లో 95 ఎకరాలోల విజయవర్ధనే ఆయిల్‌మిల్లు ఏర్పాటు చేయగా, ఆంధ్రా పాలకుల దాష్టీకానికి అనతికాలంలోనే ఫ్యాక్టరీ మూతపడిందని గుర్తుచేశారు. ఆ ఫ్యాక్టరీని ఆంధ్రా పాలకులు అమ్మకానికి పెడితే.. తాము ఉద్యమం చేస్తే వెనక్కి తగ్గారన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడంతో ఎన్‌డీడీబీకి ఆయిల్‌మిల్లు అప్పుగా ఉన్న రూ.36 కోట్లలో వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద ప్రభుత్వం రూ.8.42 కోట్లను చెల్లించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌పాం సాగువైపు రైతులను ప్రోత్సహిస్తున్నదన్నారు. రైతులకు ఎకరాకు రూ.50,900ను సబ్సిడీ కింద ఇస్తున్నదన్నారు. ఈ పంట సాగులో దేశంలో తెలంగాణనే నంబర్‌వన్‌లో ఉందన్నారు. వరి, గోధుమ సాగులో స్వామినాథన్ కొత్త వంగడాలను సృష్టించారన్నారు. మన శాస్త్రవేత్తలను ప్రపంచం మెచ్చుకుంటే మనం మాత్రం గౌరవించుకోలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నడిగడ్డలో ఏర్పాటుకానున్న కర్మాగారంలో గంటకు 30 టన్నుల పామాయిల్ గెలలను క్రష్ చేయొచ్చని పేర్కొన్నారు. పంటసాగు పెరిగే కొద్దీ క్రషింగ్ సామర్థ్యం పెంచుకోవచ్చాన్నారు. కర్మాగారం ఏర్పాటుతో ప్రత్యక్షంగా 400, పరోక్షంగా 1400 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. టెక్నికల్ ఉద్యోగులు తప్పా అందరిని ఈ ప్రాంతం వారినే నియమిస్తామన్నారు. రాష్ట్రంలోని 12 ప్రాంతాల్లో పామాయిల్ కర్మాగారాలను ఏర్పాటు



చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం, ఆయిల్‌ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఉద్యానవన శాఖ అదనపు కమిషనర్ సరోజిని, అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్, ఆయిల్‌ఫెడ్ ఎండీ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో డబ్బులు, మందు పంపిణీ కట్టడి చేయండి

## కేంద్ర ఎన్నికల బృందాన్ని కోరిన సీపీఎం నేతలు

## తెలంగాణలో కేంద్ర ఎన్నికల సంఘం బృందం పర్యటన

హైదరాబాద్,అక్టోబర్3 : కేంద్ర ఎన్నికల బృందాన్ని సీపీఎం నేతలు కలిశారు. రాష్ట్రంలో గతంలో జరిగిన ఎన్నికల తీరుపై వారికి వివరించారు. గత ఎన్నికల్లో బూత్ ఎన్నుకోడానికి ఇబ్బంది అయ్యిందని సీపీఎం నేతలు వారికి తెలిపారు. అంతేకాకుండా.. మునుగోడు ఉప ఎన్నికల్లో వందల కోట్లు ఖర్చు పెట్టారని పేర్కొన్నారు. ఓటర్లకి డబ్బు అందిన తరువాతే ఓటు వేశారని అన్నారు. ఆన్లైన్ లో ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి అవకాశం లేదని.. మూడు రోజుల ముందు వరకు అవకాశం కల్పించాలని కోరారు. పోలింగ్ సెంటర్ లో 1000 మంది ఉండకుండా చూడాలని చెప్పామన్నారు. అంతేకాకుండా.. ఎన్నికల్లో డబ్బులు, మందు పంపిణీ కట్టడి చేయాలని కోరినట్లు సీపీఐ నేతలు తెలిపారు. గత ఎన్నికల్లో వందల కోట్ల దొరికాయని.. వాటిపై ఎలాంటి శిక్ష వేశారో చెప్పాలన్నారు. హైదరాబాద్ 59 శాతం పోలింగ్ అవ్వడానికి కారణం.. బూత్ దొరకకనేనని సీపీఐ నేతలు పేర్కొన్నారు. కాగా తెలంగాణలో కేంద్ర ఎన్నికల సంఘం బృందం పర్యటిస్తుంది. సీఈసీ రాజీవ్ కుమార్ నేతృత్వంలోని బృందం మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సన్నాహాలను సీఈసీ బృందం సమీక్షించనుంది. అందులో భాగంగానే పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. సాయంత్రం ఎన్?ఫోర్స్?మెంట్ ఏజెన్సీలతో భేటీ కానున్నారు. మొత్తం 17 మంది అధికారులు రాష్ట్రంలో పర్యటించనున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సన్నాహాలను సీఈసీ నేతృత్వంలోని బృందం సమీక్షించనుంది. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. ఈ సాయంత్రం ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో సీఈసీ బృందం సమావేశం కానుంది. మరోవైపు జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో కూడా సీఈసీ బృందం ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహిస్తున్నారు. ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేయనున్నారు. ఓటర్ల జాబితా, ఈవీఎంలపై కేంద్ర ఎన్నికల సంఘం సమీక్ష నిర్వహించే అవకాశం ఉంది. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సీఈసీ బృందం సమావేశం కానుంది. ఈసీ ఒక్కో పార్టీ నుంచి ముగ్గురు ప్రతినిధులను ఆహ్వానించింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాజకీయ పార్టీల నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తారు. అంతేకాదు రాజకీయ పార్టీల ఫిర్యాదులపై సమీక్ష నిర్వహిస్తారు. రేపు ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సీఈసీ బృందం సమావేశం కానుంది. ఎల్లుండి వికలాంగ ఓటర్లు ఓటు వేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. అదే రోజు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతో సీఈసీ సమీక్ష నిర్వహించనుంది. తెలంగాణలో ఎన్నికల ఏర్పాట్లపై సీఈసీ బృందం మూడు రోజుల పాటు సమీక్ష నిర్వహించనుంది. డిసెంబర్ 13, 2018న %దీ=హా% ప్రభుత్వం రద్దు చేయబడుతుంది. దీంతో ఈ ఏడాది డిసెంబర్ 12లోగా కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. డిసెంబర్ 12 నాటికి ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు ఈసీ కార్యాచరణ సిద్ధం చేసే అవకాశం ఉంది.మూడు రోజుల పాటు తెలంగాణలో పర్యటించిన ఈసీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉంది.

# కాంగ్రెస్ అంటేనే గ్రూపులు

## గ్రూపులు లేకుంటే అది కాంగ్రెస్ పార్టే కాదు

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం,అక్టోబర్3 : ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండల కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. డబ్బే రాజకీయాలలో ప్రాధాన్యం కాదు.. నువ్వేదో పొడుస్తావని నిన్ను పాలేరు ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించలేదు అని ఆయన విమర్శలు గుప్పించారు. అప్పనంగా వచ్చిన డబ్బులతో విర్రవీగాలని చూస్తున్నావు.. ఎన్ని డబ్బుల సంచులు తెచ్చావని పాలేరు ప్రజలు నిన్ను గెలిపించారో గుర్తుకు తెచ్చుకో అని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. నీ అహంకారం, మదం పట్టిన మాటలు, అధికారంతో కాంగ్రెస్ ను నిర్వీర్యం చేసేస్తా అనుకుంటున్నావ్.. బెదిరించి తీసుకెళ్ళిన కాంగ్రెస్ కార్యకర్తలు మళ్లీ సొంత గూటికి వచ్చే రోజులు దగ్గరలోనే ఉన్నయ్ అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలు పేదల ఇంటి ముందుకే వస్తాయన్నారు. మీ ముఖాలకు పరీక్షలు నిర్వహించలేని దుస్థితిలో ఉన్నారు.. కాంగ్రెస్ పార్టీ లో టికెట్ ముందుగానే ప్రకటించడం ఉండదు.. టిక్కెట్టు ఎవరికిచ్చిన అభ్యర్థిని మనం దగ్గరుండి గెలిపించుకోవాలి అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఒక్కరిదే పెత్తనం ఉంటుంది.. అది కేవలం రాహుల్ గాంధీనే అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే గ్రూపులు.. గ్రూపులు లేకుంటే అది కాంగ్రెస్ పార్టే కాదు అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో తప్పకుండా అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# అభివృద్ధిలో భాగమవుదామా?

- ప్రతిపక్ష నేతల మాటలకు ఆగమాగ మవుదామా?
- ధర్మపురి బహిరంగ సభలో కేటీఆర్ ప్రశ్న

ధర్మపురి అక్టోబర్ 03 (ప్రజా మంటలు - రామ కిష్టయ్య సంగన భట్ల) :



దశాబ్దాల పాలకుల నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ, కేసిఆర్ నేతృత్వంలో ప్రత్యేక రాష్ట్రం సాధించి దశాబ్ద కాలంలో అభివృద్ధిని సాధిస్తుంటే, ఇంకా అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదామా లేక ప్రతిపక్షాల నేతల ఆచరణ సాధ్యం కాని మాటలకు ఆగమాగం అవుదామా తేల్చుకోవాలని రాష్ట్ర మున్సిపల్, ఐ టి శాఖల మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. ధర్మపురి క్షేత్రంలో మంత్రి కేటీఆర్, కొప్పుల ఈశ్వర్ తో కలిసి 240కోట్ల అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ బహిరంగ సభలో ప్రసంగిస్తూ...ఒక్కసారి మాకు అవకాశం ఇవ్వందన్ని కాంగ్రెస్ బీజేపీ నేతలు అర్థిస్తున్నారని,కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెడితే గొర్ల మందకు తోడేలు కాపలా ఉండే చందంగా కాగలరని ఆయన అన్నారు. ఇక భాజపా విషయానికి వస్తే గత తొమ్మిది ఏళ్లుగా నరేంద్ర మోడీ పాలన చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆకాశం అంటిన నిత్యవసర ధరలు తుంగలో తొక్కిన హామీలు ప్రజలకు మోడీ పాలన పట్ల నిరసన వ్యక్తం అవుతుందని వివరించారు. ధర్మపురి క్షేత్రానికి పురపాలక శాఖ ద్వారా 25 కోట్ల నిధులను ఎవరు అడగకుండానే వెంటనే మంజూరు చేస్తున్నట్లు హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

నిస్వార్థ ప్రజా సేవకుడు ఈశ్వర్

ధర్మపురి ఎమ్మెల్యే, రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ నిస్వార్థ ప్రజా సేవకుడు అని మంత్రి కేటీఆర్ కొనియాడారు ఆయన అత్యంత సామ్యుడు అభివృద్ధి కాముకుడని కీర్తించారు. 47ఏళ్ల ప్రజాసేవలో ఈశ్వర్ ప్రజలతో మమేకమైనారని ప్రజల హృదయాలు నిలిచిపోయారన్నారు. తాను స్వయంగా ఈశ్వరుకు అభిమానిని ప్రకటించారు. 2009 ఎన్నికల ద్వారా పది సీట్లు టిఆర్ఎస్ గెలుచుకున్న సందర్భంలో రాజశేఖర్ రెడ్డి తమ ఎమ్మెల్యేల కు ఎన్నో ఆశలు కల్పించిన సందర్భంగా ఒక పాత్రికేయుడు కొప్పుల ఈశ్వరుని కలిసి ఆయన ఆలోచన విధానం గురించి అడిగినప్పుడు... తాను కెసిఆర్ తోనే ఉంటానని కేటీఆర్ మరియు హరీష్ రావు కూడా కేసీఆర్ను వదిలి వెళ్ళిన తాను మాత్రం విడవనని జీవితాంతం కలిసి ఉంటానని చెప్పిన విషయం తెలవారి దినపత్రికల్లో వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అందుకే కేసిఆర్ కు కూడా ఈశ్వర్ అంటే సోదర ప్రేమ అమితంగా ఉందని అన్నారు. అందుకే మొదటి ప్రభుత్వంలో చీఫ్ విప్ పదవి రెండవసారి మంత్రి పదవి ఇచ్చి కెసిఆర్ సోదర ప్రేమను చాటుకున్నారని వివరించారు.

సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్, హోం మంత్రి మహమూద్ అలీ, ఎంపీ వెంకటేశ్, ఎమ్మెల్సీ రమణ, ప్రభుత్వ విప్ సుమన్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, కలెక్టర్ యాస్మి న్ భాషా, అడిషనల్ కలెక్టర్లు దివాకర, లత, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సత్తమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, ఎంపీపీ చిట్టిబాబు, జెడ్పీటీసీలు అరుణ రాజేందర్, మార్కెట్ చైర్మన్ రాజేశ్ కుమార్, ప్రజా ప్రతినిధులు వేదికాసీను లైనారు.

# స్టార్ షూటర్ ఇషాసింగ్‌కి స్వాగతం పలికిన మంత్రి మల్లారెడ్డి

హైదరాబాద్,అక్టోబర్3 : శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కి స్టార్ షూటర్ ఇషా సింగ్ చేరుకున్నారు. మంత్రి మల్లారెడ్డి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వెళ్లి స్వయంగా ఇషా సింగ్ ను సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఇషా సింగ్ మాట్లాడుతూ.. మెడల్స్ సాధించడం చాలా హ్యాపీగా ఉందన్నారు. నెక్స్ట్ ఏషియన్ ఛాంపియన్ షిప్ ఉంది. ప్రిపేర్ అవుతున్నానని అన్నారు. నన్ను సపోర్ట్ చేసిన గవర్నమెంట్ కి, సీఎం కెసిఆర్ కి థ్యాంక్స్ అని తెలిపారు. అనంతరం మల్లారెడ్డి ఇషా సింగ్ మన తెలంగాణ బిడ్డ అయినందుకు గర్వంగా ఉందన్నారు. ఇషా సింగ్ నా యూనివర్సిటీ అమ్మాయి. ఇషాకి పది లక్షల చెక్ అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో క్రీడలను ఎంకరేజ్ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో లక్షలాది ఇషా సింగ్ లు తయారవుతున్నారని అన్నారు. ప్రతి ఊరిలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇషాను వెల్కమ్ చెప్పడానికి వచ్చిన మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులతో జై కెసిఆర్, జై మల్లారెడ్డి, జై కెటిఆర్ అనిపించి హంగామా చేసారు. దీంతో శంషాబాద్ ప్రాంతమంతా మల్లారెడ్డి మాటలతో ఆహ్లాద వాతావరణం చోటుచేసుకుంది. చైనాలోని హాంగ్‌జౌలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో యువ షూటర్ ఇషా సింగ్ అద్భుత ప్రదర్శన చేసింది. ఆసియా క్రీడల షూటింగ్ చరిత్రలో నాలుగు పతకాలు సాధించిన తొలి భారత మహిళా షూటర్‌గా రికార్డు సృష్టించింది. ఈ ఉదయం జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో హైదరాబాద్‌కు చెందిన ఇషా సింగ్‌తో పాటు పాలక్, దివ్యలతో కూడిన భారత జట్టు రజతం సాధించింది. ఫైనల్లో ఈ త్రయం 1731 స్కోరుతో రెండో స్థానం దక్కించుకోగా.. 1736 స్కోరుతో చైనా స్వర్ణం కైవసం చేసుకోగా.. చైనీస్ తైజీ జట్టు కాంస్యం సాధించింది.

# మంత్రి గంగుల ఇంటి ముందు ఆశా వర్కర్ల ఆందోళన

కరీంనగర్,అక్టోబర్3 : తెలంగాణ వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా ఆశా వర్కర్లు ఆందోళనలు చేస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు ఇబ్బందులు పడుతున్నారు. నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉన్నా విధులు నిర్వహిస్తున్నామని వాపోతున్నారు. తమ జీతాలు పెంచాలంటూ ఆశా వర్కర్లు గత కొన్ని రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లాలో ఉద్రిక్తత నెలకొంది. ఆశా వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలంటూ మంత్రి గంగుల కమలాకర్ ఇంటి ముందు ధర్నా చేపట్టారు. తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ గత కొద్ది రోజులుగా ఆశ వర్కర్లు దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ ఆశ వర్కర్లు నినాదాలు చేపట్టారు. మంత్రి గంగుల బయటకు రావాలంటూ నినాదాలు చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించేంతవరకు పోరాడుతాం అంటూ ఆశ వర్కర్లు నినాదాలు చేస్తున్నారు. అయితే గంగుల ఇంటి ముందు గందరగోళ పరిస్థితి నెలకొనడంతో పోలీసులు భారీగా చేరుకున్నారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా భారీగా మోహరించారు. గంగుల ఇంట్లోకి చొరబడేందుకు ఆశావర్కర్లు ప్రయత్నించడంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు ఆశావర్కర్లకు వాగ్వాదం చోటుచేసుకుంది. ఎలాంటి షరతులు లేకుండా ఆశా వర్కర్ల డిమాండ్ మేరకు నెలకు రూ.18 వేలు ఇవ్వాలని సంగారెడ్డి ఎమ్మెల్యే టి.జగ్గారెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ ను కోరిన విషయం తెలిసిందే.. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఆశా వర్కర్లు దీక్షలు చేస్తున్నారు. సోమవారం కొండాపూర్, సదాశివపేటల్లోని దీక్షా శిబిరాలను ఎమ్మెల్యే జగ్గారెడ్డి సందర్శించి మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి, ఆశా వర్కర్లకు అండగా నిలుస్తామన్నారు. ఆశా వర్కర్ల డిమాండ్లన్నీ న్యాయమైనవే. ఆశా వర్కర్లు ఎప్పుడైనా తమ విధులను నిర్వహిస్తారని, రాష్ట్రం కోవిడ్ తీవ్ర స్థాయిలో ఉన్నప్పుడు కూడా వారు తమ కుటుంబాలకు దూరంగా సేవలందించారని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 వేల మంది ఆశా వర్కర్లు విధులు నిర్వహిస్తున్నారని, ప్రతి వెయ్యి మందికి ఒక ఆశా వర్కర్ ఉండాల్సి ఉండగా కొన్ని చోట్ల రెండు వేల మందికి ఒక్కరే పనిచేస్తున్నారని తెలిపారు. అందుకే ఆశా వర్కర్లకు పనిభారం పెరగడంతోపాటు ఆన్‌లైన్ వర్క్ కూడా పెరిగి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆశా వర్కర్లకు లక్ష్యం మేరకు వేతనాలు ఇస్తున్నారని, లక్ష్యం నెరవేరకపోతే జీతం కూడా తగ్గిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఆశా వర్కర్లకు అన్ని విధాలుగా సేవలు అందిస్తున్నా వారికి తగిన జీతం, సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. ఆశా వర్కర్లు వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలో పనిచేస్తున్నప్పటికీ వారికి హెల్త్ కార్డులు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. ఎలాంటి షరతులు లేకుండా నెలకు రూ.18 వేలు వేతనం ఇవ్వాలని, వారి కుటుంబాలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు.

# ప్రధాని మోడీ సభలకు కీలక నేతలు దూరం

## వరుసగా రెండు సభలకు నేతల డుమ్మా



హైదరాబాద్,అక్టోబర్3 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటిస్తున్నా కొందరు నేతలు మాత్రం హాజరు కావడం లేదు. మొన్న పాలమూరు సభ..నేడు నిజామాబాద్ సభకు డుమ్మా కొట్టారు. ఈ సమయంలో ఆ పార్టీకి చెందిన కీలక నేతలు మోదీ పర్యటనలో ఎక్కడ కనిపించడం లేదు. మోదీ నిజామాబాద్ సభకు మాజీ ఎంపీ విజయశాంతి, కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి దూరంగా ఉన్నారు. మెన్న జరిగిన పాలమూరు సభకు సైతం బీజేపీ ముఖ్యనేతలు దూరంగా ఉన్నారు. కొంతకాలంగా సొంత పార్టీ తీరుపై విజయశాంతి, రాజగోపాలరెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి అసంతృప్తితో ఉన్నారు. మరోవైపు ప్రధాని తెలంగాణకు వస్తే.. ఈ సమయంలో మాజీ ఎంపీ వివేక్ ఢిల్లీలో ఉన్నారు. కీలక నేతలే ప్రధాని మోదీ సభకు డుమ్మా కొట్టడంపై బీజేపీలో చర్చ జరుగుతోంది. కాగా సోషల్ మీడియాలో ఈ నేతలు త్వరలో కాంగ్రెస్ చేరబోతున్నట్లు విస్తృత ప్రచారం జరుగుతోంది. వీరంతా కాంగ్రెస్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. బిజెపికి ఆదరణ తగ్గిందన్న భావనలో వీరు ఉన్నారు.

# ప్రధానిని అవమానించిన హరీష్ రావు

## ఫ్లెక్సీలు చింపేయడంపై రఘునందన్ ఆగ్రహం



సిద్దిపేట,అక్టోబర్3 : ప్రధానమంత్రి ఫ్లెక్సీని చించేసిన మంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్ నేతలు ఈ దేశ ప్రజలకు , సిద్దిపేట జిల్లా ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. సిద్దిపేట నుంచి గజ్వేల్‌కు చేరుకున్న ప్యాసింజర్ రైల్ చెరుకుంది. రైలులో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు గజ్వేల్ వరకు రైలులో వచ్చారు. గజ్వేల్ రైల్వే స్టేషన్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బీజేపీ పార్టీ నాయకుల హోరహోరి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా నిజామాబాద్ నుంచి రైలును ప్రారంభిస్తే బీఆర్ఎస్ నాయకులు సిద్దిపేటలో వాళ్ల పార్టీ కార్యక్రమం లాగా మంత్రి హరీశ్‌రావు వ్యవహరిస్తున్నారు. సభ్య సమాజం సిగ్గు పడేలా మంత్రి హరీష్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వ్యవహరించారని.. మోదీ ఫొటో ఉన్న ఫెక్సీని చింపేశారని, టీవీ మానిటర్‌లో వస్తున్న వర్చువల్ వీడియోను కనడబకుండా టీవీని తన్నారు. ఈ ఇద్దరిపై సిద్దిపేట పోలీసులు కేసు నమోదు చేయాలి. ఇదేనా మీ పార్టీ సంస్కారం. రేపు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ అహంకారానికి తెలంగాణ సమాజం తప్పకుండా సమాధానం ఇస్తది. మేము కచ్చితంగా పార్టీ పరంగా ఈ సంఘటనను పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లి, నరేంద్ర మోదీ దృష్టికి, పార్లమెంట్ ప్రీవిలేజ్ కమిటీ దృష్టికి తీసుకెళ్తానని రఘునందన్‌రావు పేర్కొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ పంపిణీ

## యువత క్రీడల్లో రాణించాలని మంత్రి గౌడ్ పిలుపు

మహబూబ్‌నగర్,అక్టోబర్3 : యువకులు క్రీడల్లో రాణించాలని ఎక్సైజ్, క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ పంపిణీకి సీఎస్ శాంతికుమారితో కలిసి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ శ్రీకారం చుట్టారు. ముందుగా క్రీడాకారులకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో క్రీడా మైదానాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 25 వేల గ్రామాల్లో కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 వేల క్రీడా మైదానాలను పూర్తి చేశామని చెప్పారు. ఉదయం, సాయంత్రం మైదానాల్లో క్రీడలు ఆడాలన్నారు. క్రీడాకారుల కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నదన్నారు. దేశంలోనే అతి పెద్ద పార్కును మహబూబ్‌నగర్‌లో కేసీఆర్ ఎకో అర్బన్ పార్కు పేరిట ఏర్పాటు చేసుకున్నామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలతో తాగు, సాగునీటికి ఎలాంటి ఢోకా ఉండదని తెలిపారు. అనంతరం సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ క్రీడలకు సర్కారు సముచిత స్థానం కల్పిస్తున్నదన్నారు. పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కృషి అభినందనీయమన్నారు. రోడ్డుకిరువైపులా హరితహారం ఫరిడవిల్లుతున్నదని ప్రశంసించారు.అనంతరం వాలీబాల్, కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శాట్ చైర్మన్ ఆంజనేయగౌడ్, క్రీడా శాఖ డైరెక్టర్ కే.లక్ష్మి, కలెక్టర్ రవినాయక్, ఎస్పీ నరసింహ, ఎంపీపీ బాలరాజు, డీఆర్‌డీఏ పీడీ యాదయ్య, జెడ్పీటీసీ విజయనిర్మల, ఎంపీడీవో ధనుంజయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

# భారత్- కెనడాల మధ్య వివాదంపై భారత్ కఠిన నిర్ణయం

భారత్ బెదిరించినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయని ఫైనాన్షియల్ టైమ్స్ నివేదించింది. ఇండియాలో కెనడాకు చెందిన 62 మంది దౌత్యవేత్తలు ఉన్నారు. మొత్తం కెనడా దౌత్యవేత్తల సంఖ్యను 41కి తగ్గించాలని భారత్ పేర్కొంది. అయితే ఈ విషయంపై భారత్, కెనడా విదేశాంగ మంత్రిత్వ శాఖలు ఇంకా స్పందించలేదు. కెనడా మొదట భారతీయ దౌత్యవేత్తలపై హింస, బెదిరింపు వాతావరణాన్ని సృష్టించిందని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. కెనడాలో సిక్కు వేర్పాటువాద గ్రూపుల ఉనికి భారత్‌ను నిరాశపరిచిందని ఆయన అన్నారు. అదే సమయంలో, కొన్ని రోజుల క్రితం, విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో తన భేటీలో ఈ అంశాన్ని లేవనెత్తారు. ఘటన వెనుక బాధ్యులు బాధ్యత వహించాలని బ్లింకెన్ అన్నారు. హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వాదనకు మద్దతుగా కెనడా ఇంకా ఎటువంటి బహిరంగ సాక్ష్యాలను అందించకపోవడం గమనార్హం.

# అభివృద్ధి నమూనాలో గజ్వేల్ టాప్



గతంలో ప్రైవేటు ఆస్పత్రిలో 80 శాతంకు పైగా ప్రసూతి కేసులు వస్తుండేవి. గతంలో ప్రభుత్వ ఆస్పత్రిలో మాత్రం 20 శాతం కూడా ప్రసూతి కేసులు నమోదయ్యేవి కావు. ఇప్పుడు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే అధికంగా 90 శాతంకు పైగా ప్రసూతి కేసులు ప్రభుత్వ ఆస్పత్రిలోనే అవుతున్నాయి. సీఎం కేసీఆర్.. గతుకుల గజ్వేల్‌ను బతుకుల గజ్వేల్‌గా మార్చారు. ప్రతిపక్ష పార్టీలు అయిన కాంగ్రెస్, బీజేపీలు కేసీఆర్‌ను తిట్టడం సభభా, ఈ పార్టీలను ప్రజలు పాతాళంలోకి తొక్కాలి. గజ్వేల్‌కు పదివేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు మంజూరు వచ్చింది. గజ్వేల్‌లో కేసీఆర్ హాట్రిక్ ఖాయం, గజ్వేల్ మరింత డెవెలప్ అవ్వడం ఖాయం. టీపీసీసీ అంటే.. పేమెంట్ కలెక్షన్ సెంటర్‌గా మారింది, టికెట్లకు, అప్లికేషన్లకు లంచం తీసుకునే స్థాయికి కాంగ్రెస్ మారింది. తెలంగాణను ఆగం చేసే పార్టీల వెంట నడిస్తే మన బతుకులు కూడా ఆగం అవుతాయని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేటకు రైలు రావడం గొప్ప వరమని మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కొండపాక ఐఓసీ కాంప్లెక్స్‌లో మంత్రి హరీశ్‌రావు మంగళవారం నాడు మీడియా సమావేశంలో మాట్లాడుతూ..'దశాబ్దాల కల.. రైలు తెస్తామని మాట చెప్పి మాట తప్పిన వారు చాలా మంది ఉన్నారు. సీఎం కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఈ రైల్వేలైన్‌ను మంజూరు చేయించారు. 33 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించాలని, ఈ నష్టాన్ని భరించాలని కేంద్రం షరతులు పెట్టింది. అప్పుడు ఉన్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ ప్రతిపాదనకు ఒప్పు కాలేదు. రాష్ట్రంలో ముఖ్యమంత్రులు మారినా సిద్దిపేట, కరీంనగర్ రైల్వే లైన్‌ను మాత్రం పట్టించుకోలేదు. కాంగ్రెస్, బీజేపీ కాని ఓ ఒక్క నాడు ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష నెరవేర్చ లేదు. తెలంగాణ వచ్చాక, సీఎంగా కేసీఆర్ కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం. ముఖ్యమంత్రి కేసీఆర్ 33 శాతం వాటా భరించడానికి ఒప్పుకుంటూ కేంద్రానికి లేఖ రాశారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకుంటే ఈ ప్రాంతానికి రైలు వచ్చేది కాదు. బీజేపీ నేతలు అంతా మేమే తెచ్చామని, మేమే చేశామని చెప్పుకోవడం దురదృష్టకరం. 33 శాతం వాటా చెల్లించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఫొటో పెట్టకపోవడం దుర్మార్గం. 2508 ఎకరాల భూ సేకరణ కోసం 310 కోట్లు, 33 శాతం రాష్ట్ర వాట కింద 330 కోట్లు.. మొత్తం 640 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెడితే ఈ రోజు సిద్దిపేటకు రైలు వచ్చింది. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, ప్రజలను ఒప్పించి భూ సేకరణ చేసి ఇచ్చాం. ప్రోటోకాల్ ప్రకారం ఈ ప్రాంత ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఫొటో కూడా పెట్టలేదు. ప్రజలకు అన్ని విషయాలు తెలుసు.. ఈ విజయం తెలంగాణ ప్రజలది. ఆనాడు రైల్వే లైన్ సాంక్షన్ చేయించింది

# అవినీతి కారణంగానే కెసిఆర్‌ను దూరం పెట్టా

- ఓ కుటుంబం చేతిలో తెలంగాణ బందీ అయ్యింది
- అందుకే ఎన్డీఎలో చేరుతానని వచ్చినా ఒప్పుకోలేదు
- కెసిఆర్‌ను ఓడించేందుకు మహిళలు ముందుకు రావాలి
- కాంగ్రెస్,బిఆర్ఎస్‌లు రెండూ ఒక్కటేనని గుర్తించండి
- నిజామాబాద్ వేదికగా ప్రధాని మోడీ ఘాటు విమర్శలు



నిజామాబాద్,అక్టోబర్3 : ఎన్డీఏ చేరతానని సీఎం కేసీఆర్ వెంటపడ్డప్పటికీ ఆప్రతిపాదనను తాను ఒప్పుకోలేదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ అవినీతి, కుటుంబ పాలన కారణంగానే ఆయనను దూరం పెట్టామని అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన జనగర్జన సభలో మోదీ మాట్లాడుతూ.. కుటుంబ పాలనకు ప్రజలు మరో అవకాశం ఇవ్వొద్దన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులంతా దోపిడీ చేస్తున్నారని విరుచుకుపడ్డారు. తెలంగాణను ఓ కుటుంబం దోచుకుంటోంది. ఎంతోమంది బలిదానాలతోనే తెలంగాణ సాకారమైంది. తెలంగాణ వచ్చాక ఒక కుటుంబమే బాగుపడింది. కేసీఆర్ పాలనలో అవినీతి పెరిగింది. కేసీఆర్, ఆయన కుమారుడు... ఆయన కుమార్తె, అల్లుడు మాత్రమే ధనికులయ్యారు. కేంద్రం ఇచ్చిన నిధులనూ బీఆర్ఎస్ దోచుకుంటోందని దుయ్యబట్టారు. ఉద్యోగాల్లో అసలైన యువతకు అవకాశం రావడం లేదు. కేసీఆర్ గతంలో హైదరాబాద్ ఎన్నికలపుడు నాతో అప్యాయంగా ఉన్నాడు. ఆర్భాటంగా స్వాగతం పలికాడు.. ఇప్పుడేమైంది..మా అవసరం తీరాక ఆయన ప్రవర్తన మారిపోయింది. మా కార్యకర్తలను ఎన్ని రకాలుగా వేధించినా భయపడేది లేదు. కాంగ్రెస్ కూటమి రానీయక పోవడంతో మళ్లీ నా దగ్గరికి కేసీఆర్ వచ్చాడు. తన కొడుకును ఆశీర్వదించమని అడిగాడు. నేను నిరాకరించాను.. నాటి నుంచి నా కళ్లలోకి చూడ్డానికి కూడా సీఎం కేసీఆర్ భయపడుతున్నాడు. వాళ్లిద్దరూ తెరచాటు ఒప్పందాలు చేసుకున్నారు..తెలంగాణ ప్రజల్లో చాలా టాలెంట్ ఉంది. కరోనాకు మందు కనిపెట్టారు. నిజాం నవాబులు హైదరాబాద్‌ను వదలకపోతే ఒకే ఒక్క గుజరాతీ బిడ్డ వల్లబాభాయ్ పటేల్ వారిని తరిమేశారు. ఈ రాష్ట్రంలో కుటుంబ పాలన అవసరం లేదు. వేలాది మంది బలిదానం చేసి సాధించిన రాష్ట్రాన్ని ఒకే కుటుంబం కబ్జా చేసింది. ఇక్కడి ప్రజల కలలను తుంచేశారు. కాంగ్రెస్ వారితో కూడా అప్రమత్తంగా ఉండాలి. కాంగ్రెస్ ఒకసారి అధికారంలోకి వచ్చిన రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రాదు. బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌తో సంబంధం ఉంది. వాళ్లిద్దరు తెరచాటు ఒప్పందాలు చేసుకున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఇలాగే చీకటి ఒప్పందాలు జరిగాయి. ఎన్టీపీసీ విద్యుత్ ఉత్పత్తిని తెలంగాణకే వినియోగిస్తున్నారు. రైల్వే, ఆరోగ్య పథకాలు తెలంగాణ ప్రజలకు అంకితం చేశాం. నిజామాబాద్ మహిళలు, రైతులకు ధన్యవాదాలు. మీరు ఇచ్చిన అపురూప స్వాగతంతో ధన్యుడిని. ఈ ఎన్నికల్లో నారీ శక్తి చూపించాలి. మీ ఓట్ల బలంతో వాళ్లు బలవంతులు అయ్యారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గతంలో లేని విధంగా నిజామాబాద్ సభలో ప్రధాని మోదీ పూర్తిగా రాజకీయ ప్రసంగం చేశారు. అందులో కేసీఆర్ ను టార్గెట్ గా చేసుకుని ఆయన చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. గ్రేటర్ ఎన్నికలు ముగిన తర్వాత రోజే కేసీఆర్ ఢిల్లీ వెళ్లారు. ఎందుకు వెళ్లారో తెలియదు కానీ.. ఆ రోజున కేసఆర్ తనతో ఏం మాట్లాడారో మోదీ చెప్పారు. ఎన్డీఏలో చేరుతామని.. గ్రేటర్ హైదరాబాద్ మేయర్ పీఠం ఇస్తామని కేసీఆర్ ప్రతిపాదన పెట్టారని మోదీ చెప్పారు. అయితే ఎన్డీఏలో చేర్చుకునేందుకు తాము సిద్ధంగా లేమని చెప్పామని మోదీ స్పష్టం చేశారు. ఆ తర్వాత కేసీఆర్ మరోసారి ఢిల్లీకి వచ్చి తన కుమారుడు కేటీఆర్‌కు బాధ్యతలు ఇస్తానని.. సహకరించాలని కోరారన్నారు. అయితే తాను మీరేమైనా రాజులా అని ప్రశ్నించానని మోదీ తెలిపారు. ప్రజలు ఆశీర్వదిస్తేనే పాలకులు అవుతారని చెప్పాన్ననారు. అప్పుడే కేసీఆర్ అవినీతి చిట్టా అంతా తాను చెప్పానన్నారు. అప్పట్నుంచి కేసీఆర్ తనను కలవడం మానేశారని చెప్పారు. గ్రేటర్ ఎన్నికలకు ముందు వరకూ తాను వస్తే.. స్వాగతం చెప్పేందుకు కేసీఆర్ వచ్చే వారని.. ఆ తర్వాత నుంచి మొహం చాటేస్తున్నారని మోదీ తెలిపారు. తన కళ్లలోకి చూడటానికి కేసీఆర్ భయపడుతున్నారని మోదీ వ్యాఖ్యానించారు. ఎంతో మంది బలిదానాలతో వచ్చిన తెలంగాణను ఓ కుటంబం దోచుకుంటోందని మోదీ మండపడ్డారు. తెలంగాణ తరహాలో డబ్బులు వెదజల్లి గెలవాలనుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం ఉందన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్‌కు బీఆర్ఎస్సే డబ్బులు పంపిందని స్పష్టం చేశారు. కేసీఆర్ పాలనలో అవినీతి పెరిగిందని కుటుంబసభ్యులందరూ దోపిడీ చేస్తున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. తనపై నమ్మకం ఉంచి.. తెలంగాణలో బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వారని. కేసీఆర్ కుటుంబం దోచుకున్నదంతా కక్కిస్తానని హామీ ఇచ్చారు. కేసీఆర్ , ఆయన కమారుడు, కుమార్తె, అల్లుడు మాత్రమే ధనవంతులయ్యారని మోదీ విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అలయాల సొమ్మునూ దోచుకుంటుందోని విమర్శించారు.

# ఓటుకు నోటు కేసులో మరేవంత్‌కు చుక్కెదురు

## విచారణకు నిరాకరించిన సుప్రీం ధర్మాసనం

## తిరిగి హైకోర్టుకు చేరిన కేసు వ్యవహారం

న్యూఢిల్లీ,అక్టోబర్3 : ఓటుకు నోటు కేసులో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఓటుకు నోటు కేసు అవినీతి నిరోధక చట్టం పరిధిలోకి రాదని, ఏసీబీ పరిధిలోకి రాదంటూ రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం.. ఇరు వర్గాల వాదనలు వినింది. ఈ కేసులో ప్రాథమిక సాక్ష్యాలు ఉన్నాయని, అన్నీ విషయాలు ట్రయల్ కోర్టుకు ఇచ్చామని తెలంగాణ ప్రభుత్వం తరపు లాయర్లు వాదించారు. ఈ కేసు ఏసీబీ పరిధిలోకి రాదని, కేసును కొట్టివేయాలని రేవంత్ రెడ్డి తరపు న్యాయవాదులు వాదించారు. ఇరు వర్గాల వాదనల అనంతరం రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు సుప్రీంకోర్టు మంగళ వారం తీర్పు వెలువరించింది. దీంతో ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి షాక్ తగిలినట్లు అయింది.టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిఓటుకు నోటు కేసు మళ్లీ హైకోర్టుకు వచ్చి చేరింది. ఓటుకు నోటు వ్యవహారంలో ఐదుగురు సాక్షులను ఒకే సారి క్రాస్ ఎగ్జామిన్ చేయడానికి అవకాశం కల్పించాలని రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు విచారణను ముగించింది. హైకోర్టు నిర్ణయం తీసుకోవాలని ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చినందున ఇకపై ఈ కేసు విచారణ సుప్రీంకోర్టులో అవసరం లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. పిటిషన్‌పై తదుపరి నిర్ణయం హైకోర్టు పరిధిలో ఉంది కాబట్టి... విచారణను ముగిస్తున్నట్లు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి ధర్మాసనం ప్రకటించింది. దీంతో రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసు విచారణ హైకోర్టులో జరుగ నుంది. కాగా.. ఓటుకు నోటు వ్యవహారంలో ఉన్న సాక్షులను విడి విడిగా క్రాస్ ఎగ్జామిన్ చేయాలని ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అందరినీ ఒకేసారి కలిపి క్రాస్ ఎగ్జామిన్ చేయాలన్న రేవంత్ రెడ్డి విజ్ఞప్తిని ప్రత్యేక కోర్టు తిరస్కరించిన విషయం విషయం తెలిసిందే. ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రేవంత్ హైకోర్టులో సవాలు చేయగా.. స్థానిక కోర్టు నిర్ణయాన్ని హైకోర్టు సమర్థించింది. దీంతో హైకోర్టు ఉత్తర్వులపై రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సాక్షులను ప్రశ్నించే విషయంలో రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటషన్‌పై 2021 మే నెలలో సుప్రీం కోర్టు విచారణ జరిపింది. రేవంత్ రెడ్డి దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌పై ఐదు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని 2021 మే 28నజస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌ల ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ట్రయల్ కోర్టులో సాక్షుల క్రాస్ ఎగ్జామినేష్ జరగకూడదని ఉత్తర్వుల్లో పేర్కొంది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల తర్వాత తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం వెలువరించలేదు. అదే విషయాన్ని ఈరోజు విచారణ సందర్భంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి ధర్మాసనానికి రేవంత్ రెడ్డి తరపు న్యాయవాదులు తెలిపారు. గతంలో ఓటుకు నోటు కేసుకు సంబంధించి హైకోర్టును రేవంత్ ఆశ్రయించారు. అసలు ఈ కేసు ఏసీబీ పరిధిలోకి రాదంటూ పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే రేవంత్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును రేవంత్ రెడ్డి ఆశ్రయించారు. దీంతో ఈ కేసులో రేవంత్ తదుపరి కార్యాచరణ ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. తెలుగు రాష్ట్రాల్లో ఓటుకు నోటు కేసు ఎంత పెద్ద సంచలనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. ఏకంగా అప్పటి ఏపీ సీఎంగా ఉన్న చంద్రబాబు ఈ కేసులో చిక్కుకోవడంతో తెలుగునాట కలకలం రేపింది. రేవంత్ రెడ్డి సమక్షంలో ఎమ్మెల్సీ స్టీఫెన్‌సన్‌తో చంద్రబాబు ఫోన్ కాల్ మాట్లాడిన ఆడియో ప్రకంపనలు సృష్టించింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ గెలుపొందేందుకు స్టీఫెన్‌సన్‌కు డబ్బులు ఆఫర్ చేయగా.. ఆయన ఇంట్లో రేవంత్ రెడ్డి డబ్బుల బ్యాగ్‌తో అడ్డంగా ఏసీబీకి బుక్ అయ్యారు. ఈ కేసులో రేవంత్ రెడ్డి కొద్ది నెలల పాటు జైల్లో ఉండి, ఆ తర్వాత బెయిల్‌పై బయటకొచ్చారు. ఈ కేసులో చంద్రబాబును కూడా ముద్దాయిగా చేర్చాలని మంగళగిరి వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఎప్పటినుంచో న్యాయపోరాటం చేస్తున్నారు. 2017లో ఓటుకు నోటు కేసుకు సంబంధించి సుప్రీంలో ఆళ్ల రామకృష్ణారెడ్డి రెండు పిటిషన్లు వేశారు. ఈ కేసులో చంద్రబాబును కూడా ముద్దుగా చేర్చాలని కోరుతూ ఒక పిటిషన్ వేయగా.. సీబీఐ దర్యాప్తుకు ఆదేశాలు ఇవ్వాలని మరో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లపై అక్టోబర్ 4న విచారణ జరగనుంది. ఐటెం నెంబర్ 42గా లిస్ట్ అవ్వగా.. జస్టిస్ సంజయ్ కుమార్, ఎంఎం సుందరేశ్ ధర్మాసనం దీనిపై విచారణ చేపట్టనుంది. తెలంగాణలో ఇప్పటికే ఎన్నికల వేడి మొదలవ్వగా.. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు రేవంత్ ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే గత ఎన్నికల్లో ఏపీలో టీడీపీ ఓటమి పాలవ్వగా.. ఈ సారి ఎలాగైనా గెలుపేందుకు చంద్రబాబు ఇప్పటినుంచే వ్యూహాలు రచిస్తున్నారు. ఇలాంటి తరుణంలో ఓటుకు నోటు కేసు మరోసారి తెరపైకి రావడం కీలకంగా మారింది.

# పసుపు బోర్డు ఇవ్వగానే ఓటెయ్యొద్దు

(మొదటిపేజీ తరువాయి)

ఊదరగొట్టి అధికారంలోకి వచ్చి యువతను మోసం చేశాడు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీజేపీకి, బీఆర్ఎస్‌కు సంబంధం ఉందని ఇవాళ చాలా మంది అంటున్నారు.. ఇవాళ మోదీని కేసీఆర్ విమర్శించినంతా, బండకేసికొట్టినట్టుగా ఈ దేశంలో ఏ పార్టీ వ్యక్తి అయినా మాట్లాడిండా? ఒక్కసారి ఆలోచించండి అని కేటీఆర్ సూచించారు. మోదీ ఏం చేసిండని ఆయనతో అంటకాగేందుకు. 2014లో ఎన్నికల ముందు రోజు ఆయన ఏం చెప్పిండు. జన్‌ధన్ ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తానని చెప్పిండు.. ఎవరి ఖాతాలోనైనా పడ్డాయా? అని కేటీఆర్ ప్రశ్నించారు. అందుకే బీజేపీకి ఒక్క ఓటు కూడా పడకూడదు. గుండుసున్నా పడాలి. ఆ పార్టీకి సిగ్గుశరం ఉందా? మోదీ దేవుడని బండి సంజయ్ చెబుతుండు. సిలిండర్ ధర, పెట్రోల్, నిత్యావసరాలు పెంచినందుకా మోదీ దేవుడా? అని మంత్రి ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్ష పార్టీలపై మంత్రి కేటీఆర్ నిప్పులు చెరిగారు. గాంధీని పూజిస్తావా..? గాడ్సేని పూజిస్తావా..? దమ్ముంటే నిజామాబాద్‌లో చెప్పాలని ప్రధాని మోదీకి మంత్రి కేటీఆర్ సవాల్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన సభలో మంత్రి కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. జాతిపిత మహాత్మాగాంధీని చంపిన మొట్టమొదటి టెర్రరిస్టు భారతదేశంలో నాథూరామ్ గాడ్సే అనే ఒక వెధవ అని కేటీఆర్ మండిపడ్డారు. వాడిని ఆరాధించే దిక్కుమాలిన పార్టీ ఇవాళ మన దేశానికి అవసరమా? అని అడుగుతున్నాను. ఇలాంటి దుర్మార్గులతో పొత్తు పెట్టుకునే ఖర్మ మాకు లేనే లేదు. ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వ్యక్తిని, ఓటుకు నోటు దొంగను ఇవాళ పార్టీ ప్రెసిడెంట్‌గా పెట్టుకున్న నక్కజిత్తుల కాంగ్రెసోళ్లు ఎన్ని మాటలు మాట్లాడినా నమ్మొద్దు. సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి.. పట్టణాన్ని, నియోజకవర్గాన్ని బాగు చేసుకుందాం. జగిత్యాలను రాష్ట్రంలోనే ఉన్నతంగా తీర్చిదిద్దుకుందాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్‌కే మరోసారి అవకాశం ఇవ్వండి

వ్యాఖ్యలు చేశారు.ఈ మధ్యకాలంలో ఎంఐఎం నేతలు ప్రతీ కార్యక్రమంలోనూ కేసీఆర్‌ను ఆకాశానికి ఎత్తుతున్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని ప్రస్తావిస్తూ మరోసారి బీఆర్ఎస్ పార్టీను గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేస్తు న్నారు. అటు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ సైతం ఎక్కడికి వెళ్లినా.. ముందుగా కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రశంసిస్తూనే సభను ప్రారంభిస్తున్నారు. రాష్ట్రాన్ని ఇంతగా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు మరోసారి అవకా శం ఇవ్వాలని కోరుతున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఒక బ్లాక్ మెయిలర్ ఉన్నాడని, మరొకరు మతవిద్వేషాలను రెచ్చగొడుతున్నార ని, వారికి అవకాశం ఇస్తే రాష్ట్ర ప్రశాంతతకు భంగం కలుగుతుందని అసదుద్దీన్ ధ్వజమె త్తారు. ప్రజల కష్టాలు తీరుస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని చెప్పారు. పంపుసెట్ల వినియోగంలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ స్థానం లో సీఎం కేసీఆర్ నిలబెట్టారని.. చేపలు, గొర్రెల పెంపకంలో రాష్ట్రం రెండో స్థానంలో ఉందని ఓవైసీ అన్నారు. మైనార్టీల కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని, మరో సారి కేసీఆర్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు అసదుద్దీన్ ఓవైసీ.

# తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

(మొదటిపేజీ తరువాయి)

పూర్తిచేశాం.ప్లాంట్ నుంచి తయారయ్యే విద్యుత్‌లో.. అధిక భాగం తెలంగాణకే కేటాయిస్తాం. ప్లాంట్ శంకుస్థాపన చేసింది నేనే.. ప్రారంభించింది నేనే.మా గ్యారంటీలకు ఇదే నిదర్శనమని మోదీ వ్యాఖ్యానించారు. తెలంగాణకు అండగా ఉంటాం. ఇక్కడి ప్రజల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను బీజేపీ ప్రభుత్వం చేపట్టిందన్నారు. బీజేపీ ప్రభుత్వం శంకుస్థాపనలే కాదు.. ఆ పనులను కూడా సకాలంలో పూర్తి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. తెలంగాణ ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చేందుకు మేము కృషి చేస్తున్నాం. త్వరలో భారతీయ రైల్వే 100 శాతం ఎలక్ట్రికేషన్ అవుతుంది. ఇది మా వర్క్ కల్చర్ అని చెప్పారు. బీబీ నగర్‌లో నిర్మిస్తున్న ఎయిమ్స్ భవనం పనులు చాలా తొందరగా పూర్తవుతున్నాయని.. ప్రజలంతా మేము చేసిన పనులను చూస్తున్నారని మోదీ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.8 వేల కోట్ల విలువైన పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. తెలంగాణలో 20 క్రిటికల్ కేర్ బ్లాకులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్‌ను మోదీ జాతికి అంకితం చేశారు. మనోహరాబాద్-సిద్దిపేట రైల్వేలైన్, సిద్దిపేట-సికింద్రాబాద్ రైలును ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్‌టిపిసి ప్లాంట్ శంకుస్థాపన చేసిందీ, ప్రారంభించింది తానేనని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. బిజెపి ఇందూరు ప్రజాగర్జన బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించారు. మహిళలు పెద్ద సంఖ్యలో రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని, కొన్ని రోజుల క్రితమే మహిళా రిజర్వేషన్ల బిల్లును ఆమోదించుకున్నామన్నారు. భవిష్యత్‌లో మరింత మహిళా శక్తిని మనం చూడనున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో అత్యాధునిక సూపర్ పవర్ థర్మల్ విద్యుత్ కేంద్రం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఎన్‌టిపిసితో తెలంగాణలో నాలుగు వేల మెగావాట్లు విద్యుత్ అందుబాటులోకి వస్తుందని మోడీ వెల్లడించారు. ఎన్‌టిపిసి సూపర్ పవర్ ప్లాంటుతో తెలంగాణలో ఎంతో మార్పు రానుందని వివరించారు. పెద్దపల్లి ఎన్‌టిపిసి విద్యుత్ ప్లాంట్‌ను శరవేగంగా నిర్మించుకున్నామని, ఎన్‌టిపిసి ఎ÷-లాంట్ నుంచి తయారయ్యే విద్యుత్‌లో ఎక్కువ భాగం తెలంగాణకే కేటాయిస్తామని మోడీ హామీ ఇచ్చారు. బిజెపి నేతలు కిషన్ రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్, అర్వింద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని నమ్మితే మోసపోతాం

## దేశంలో గజ్వేల్ ఆదర్శ నియోజకవర్గంగా నిలిచింది

## మేనిఫెస్టోలో చెప్పన హామీలన్ని ముఖ్యమంత్రి నెరవేర్చారు

## మంత్రి హరీష్‌రావు కీలక వ్యాఖ్యలు

గజ్వేల్,అక్టోబర్3 : గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభవార్త తెలిపారు. పదివేలమందికి గృహ లక్ష్మీ ఇళ్లు మంజూరు చేశారు. అయితే మరో రెండు రోజుల్లోనే లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ కానున్నాయి.ఇదిలా ఉండగా.. గజ్వేల్ నియోజకవర్గంలో నూతనంగా నిర్మించిన వంద పడకల మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. అలాగే గజ్వేల్‌లో ఒక్కరోజులోనే 530 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం సంతోషంగా ఉందని హరీష్ రావు అన్నారు. 300 కోట్ల రూపాయలతో నిర్మించికున్న ఔటర్ రింగ్ రోడ్డుని.. అలాగే 150 కోట్ల రూపాయలతో గజ్వే మున్సిపాలిటీలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ప్రారంభించున్నామని పేర్కొన్నారు. అయితే 36 కోట్ల రూపాయలతో నిర్మించుకున్న మాతా శిశు ఆసుపత్రి ద్వారా గర్భిణీలకు, చిన్నపిల్లలకు మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుంచి ప్రాతినిధ్యం వహించాడు కాబట్టే అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని వ్యాఖ్యానించారు. గతంలో గజ్వేల్ ప్రాంతంలో తమ కూతుర్లను నీళ్లు మోపిస్తారేమోనని తల్లిదండ్రులు భయపడేవారని.. కానీ ఈరోజు పొయ్యి దగ్గరకు మంచినీళ్లు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు.

prajamantalau daily pages (04-10)_times of varha main (13-2).qxd 10/4/2023 1:37 AM Page 4



# దళితులను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

### గృహలక్ష్మి పథకంలో దళితులకు ప్రాధాన్యత లేదు

### మారుపాక అనిల్ కుమార్

### డిహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




**ఎల్కతుర్తి అక్టోబర్ 03 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి, దళిత బంధు పథకాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన లక్ష్యాలకు విరుద్ధంగా అధికార పార్టీ కార్యకర్తలకు పళ్ళెంలో ఫలహారంగా పంచి పెడుతూ స్థానిక ఎమ్మెల్యేలు హారులైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నార ని డిహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ విమర్శించారు. మంగళ వారం రోజున ఎల్కతుర్తి లో విలేకరుల సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్ పిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఎమ్మెల్యే లకు ఎంపిక బాధ్యత అప్పగించి హరులైన వారికీ అన్యాయం చేశారు. గృహ లక్ష్మీ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ఆ పార్టీ నాయకులు ఇచ్చిన లిస్టులోనే లబ్ధిదారుగా ప్రకటిం చారు. గ్రామాల్లో గ్రామసభలు పెట్టి ఎంపిక చేయలేదు. నియోజకవర్గంలో ఇచ్చే దళిత బంధు ఉరికో కోడి ఇంటికో ఇక లాగా ఉందని ఎద్దేవా చేశారు దళిత బంధు రాజకీయ పథకమా లేక పేదల సంక్షేమం కోసం అని ప్రశ్నించారు.ప్రస్తుతం నియోజకవర్గానికి 1100 చొప్పున కేటాయించినవి కలెక్టర్లకు అధికారం ఇచ్చి గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలన్నారు. మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో దళితులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళితుల బడ్జెట్ ధనవంతులకు ఖర్చు చేస్తుందన్నారు . బిరాస పాలనలో దళితులకు అడుగడుగునా అన్యాయమే జరిగిందన్నారు. ప్రభుత్వం దళిత బంధు పారదర్శకంగా అమలు చేయకపోతే రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి దళితుల చేత తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు .గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జీవో నెంబర్ 58, 59 ప్రకారం ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న వారందరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వాలి. ఎస్సీ కార్పొరేషన్ పెండింగ్ రుణాలకు నిధులు విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడానికి ప్రతి నియోజకవర్గ కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం, మండల కేంద్రంలో 24 గంటల పాటు అందుబాటులో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల హామీ 9 సంవత్సరాల కాలంగా నోచుకోలేదు. నియోజకవర్గంలో విద్యా ,వైద్య, ఉపాధి రంగాలకు ప్రాథమిక ఇవ్వకుండా మాది సంక్షేమ ప్రభుత్వం సంక్షేమ పాలన చేస్తున్నామని చెప్పడం. ప్రజలను వంచించడమే.దళిత, బహుజన వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి పేదలు, కూలీలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మర్రి శ్రీనివాస్, డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్, జిల్లా సహాయ కార్యదర్శి శనిగారం రాజకుమార్, మండల కన్వీనర్ తాళ్లపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధశ్రమానికి విజ్ఞాన్ నెక్ట్స్ జెన్ విద్యార్థుల చేయూత




**హుజూరాబాద్ అక్టోబర్ 03 (ప్రజామంటలు):** హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక విజ్ఞాన నెక్ట్స్ జెన్ పాఠశాల విద్యార్థులు అనాథ బాలల సంరక్షణ సంస్థకు తమ వంతు సహాయం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే పోచంపల్లి రాజయ్య ఫౌండర్ గా ఉన్న మంథని డివిజన్ హ్యాండీక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ, గోదావరిఖని తమ సభ్యులైన రవణమ్మ, గాయత్రీలను పాఠశాలకు పంపించగా, విజ్ఞాన్ నెక్ట్స్ జెన్ పాఠశాల యాజమాన్యం, పిల్లలు కలిసి రూపాయలు 8044/- నీ వెల్ఫేర్ సొసైటీ కి పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ తాము ఇంత పెద్ద మొత్తం ఇస్తారని ఆలోచించలేదని, ఇంత పెద్ద మొత్తం ఇచ్చి తమ సొసైటీని, అందులో ఉన్న అనాధాలని ఆదుకున్నందుకు పాఠశాల పిల్లలకి, పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్కువ మొత్తం కలెక్ట్ చేసిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. అలాగే వెల్ఫేర్ సొసైటీ సభ్యులు విద్యార్థులను మెడల్స్, సర్టిఫికెట్లతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

## భారత జాగృతి జిల్లా కో-కన్వీనర్గా బేరె యాదగిరి



**భీమదేవరపల్లి అక్టోబర్ 03 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన బేరె యాదగిరిని హనుమకొండ జిల్లా కో. కన్వీనర్ గా నియమించినట్లు జాగృతి రాష్ట్ర నాయకులు దాస్యం విజయ్ భాస్కర్, జిల్లా అధ్యక్షులు మూల రాము తెలుపుతూ నియామ క పత్రాన్ని అందజేశారు. ఈయన తెలంగాణ జాగృతి ప్రారంభం నుండి ఇప్పటివరకు భీమదేవరపల్లి మండల కన్వీనర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. మండలములో జాగృతిని బలపరచడంలో కీలకపాత్ర పోషించారు. ఈ సందర్భంగా బేరె యాదగిరి మాట్లాడుతూ, జాగృతి లక్ష్యాలు, ఆశయాలు గ్రామ గ్రామాన విస్తృత పరుస్తూ భారత జాగృతిని జిల్లా వ్యాప్తంగా పటిష్టం చేయుటకు తన వంతు సహకారం కృషి ఉంటుందని తెలిపారు.

## మంత్రి పర్యటన సందర్భంగా పలువురి ముందస్తు అరెస్ట్



**జగిత్యాల అక్టోబర్ 03 (ప్రజామంటలు):** అంగన్వాడీ ఉద్యోగులు, ఆశా వర్కర్లు మరియు సిఐటియూ నాయకులను ముందస్తు అరెస్ట్. గత కొన్ని రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో నిరవధిక సమ్మె చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి మంగళవారం మంత్రి కెటిఆర్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి వస్తున్న సందర్భంగా ముందస్తుగా అంగన్వాడీ ఉద్యోగులను, ఆశా వర్కర్లు, సిఐటియూ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలింపు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తమ సమస్యలు శాంతి యుతంగా మంత్రి దృష్టికి తీసుకు వెళ్దామని అనుకుంటే మమ్మల్ని బాధాకరంగా అరెస్ట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

## గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలుకు సన్మానం




**కొడిమ్యాల అక్టోబర్ 03 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని తిరుమలాపూర్లో ప్రమోషన్ మీద గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా వచ్చిన జ్యోస్న దేవిని, అంతకు ముందు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తించిన సాయిని ఐలయ్య ను వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు శాలువాలతో సన్మానిచారు. ఈ కార్యక్రమంలో తిరుమలపూర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జ్యోస్నా దేవి, మాజీ ప్రధానోపాధ్యాయులు ఐలయ్య, రాంసాగర్ మాజీ ప్రధానోపాధ్యాయులు అంజయ్య, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ రెడ్డి, ఏనుగు ఆదిరెడ్డి, గుడి భూపతి రెడ్డి, దీకొండ శ్రీదర్, శంకర్, ఉపాద్యాయులు సరిత, ప్రశాంత్, కిషోర్, లక్ష్మి నారాయణ, చక్రధర్, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### సిఐటియయూ జిల్లా కమిటీ డిమాండ్

**కోరుట్ల అక్టోబర్ 03 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలోని 9వ రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం విప్లవం అయిందని సిఐటియు జిల్లా నాయకులు కడకుంట్ల నాగరాజు, యెల్ల పోషన్న అన్నారు. ఆశ వర్కర్ సమస్యల పరిష్కరించకుంటే నీరవధిక సమ్మెను కొనసాగిస్తామని అన్నారు, ఆశ వర్కర్లతో ఉదయం నుంచి రాత్రి దాకా రాష్ట్ర ప్రభుత్వం పనులు చెప్పించు కుంటుందని అన్నారు. నిత్యవసదరాలు రోజురోజుకు పెరుగుతుంది, కానీ మా జీతాలు పెరుగుతలేదని ఆవేదం వ్యక్తం పరిచారు, కనీసం ఆశ వర్కర్లకు 18,000 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఉద్యోగుల భద్రత పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ నాయకురాలు పద్మ, లక్ష్మి, జ్యోతి, ఎండి. ఇర్ఫాన్ పాల్గొన్నారు.





జిల్లా కేంద్రానికి సమీపంలోని తాటిపల్లి సురభి గోశాలలో 108 మంది భక్తులతో జరప తలపెట్టిన భాగవత సప్తాహ, పఠన జ్ఞాన యజ్ఞం, మంగళవారం రెండవ రోజు ఆహ్లాదంగా జరిగింది. 108 మంది భక్తులు భాగవత గ్రంథాలను తలపై పెట్టుకుని, శ్రీకృష్ణ ఆలయం నుండి వారికి కేటాయించిన స్థలంకు పోయి పారాయణం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పూటూరి అశోక్ బాబు, రమాదేవి, పూటూరి ఓంకార్ నాథ్, నవత, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం భక్తులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు అధ్యక్షునిగా పెండ్యాల ఐలయ్య



**హుస్నాబాద్ అక్టోబర్ 03 (ప్రజామంటలు):** హుస్నాబాద్, అక్కన్నపేట, కొహెడ, హుస్నాబాద్ టౌన్,మరియు మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు దాదాపు 50 సంఘాల అధ్యక్షులు కలిసి సిద్దిపేట జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని జిల్లా నూతన డైరెక్టర్ గా గోవర్ధనగిరికి చెందిన సీనియర్ నాయకుడు పెండ్యాల ఐలయ్య ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ.... నన్ను డైరెక్టర్ గా ఎన్నుకున్నందుకు అన్ని సంఘాల అధ్యక్షులకు అలాగే హుస్నాబాద్, అక్కన్నపేట్, కొహెడ, హుస్నాబాద్ టౌన్, మండల అధ్యక్షులు అందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమస్యలపై,అభివృద్ధిపై జిల్లా అధికారుల, మండల అధ్యక్షుల సహకారంతో పరిష్కరించి అందరికీ అందుబాటులో ఉంటూ ప్రభుత్వ అధికారులకు,సంఘాల అధ్యక్షుల కు సభ్యులకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి తప్పకుండా అందేలా కృషి చేస్తానన్నారు.

## కలెక్టర్ సిహెచ్. శివలింగయ్యపై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి

### భోజన విరామ సమయంలో ఉద్యోగ సంఘాల నిరసన



**జనగామ అక్టోబర్ 03 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టరేట్ ఎదుట కలెక్టర్ పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్, తెలంగాణ నాన్ గేజీ టెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్, తెలంగాణ సాంస్కృతిక సారథిలు ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీజీవో అధ్యక్షుడు సింగం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కొర్నేలియస్ డాక్టర్ పి. సుగుణాకర్ రాజు, (ట్రేస్సా) కార్యదర్శి పి.రవీందర్, టీఎన్జీవో అధ్యక్షుడు కాజా షరీఫ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ.... జనగామ జిల్లాను అన్ని విభాగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తు నిత్యం ప్రజల మధ్యలో అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న జిల్లా పాలన అధికారి కలెక్టర్ సిహెచ్. శివలింగయ్యను విమర్శించడం శోచనీయం,హేయమైన చర్యగా వారు భావించారు.జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందించడంలో కీలక పాత్ర వహించడం జరుగుతుందని ప్రజలకు అందించే సేవలపై అధికారులకు సూచనలు ఆదేశాలు జారీ చేస్తూ నిత్యం అంకితభావంతో పనిచేసే వ్యక్తి అని అన్నారు. కొందరు వారి వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం జిల్లా కలెక్టర్ పై దుష్ప్రచారం తప్పుడు ఆరోపణలు చేయడం జరుగుతుందన్నారు. ఆ వ్యాఖ్యాలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, ఉద్యోగ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల సంరక్షణలో

# దేశానికే ఆదర్శవంతంగా తెలంగాణ పోలీస్

### ఘనంగా జిల్లా పోలీస్ కార్యాలయ ప్రారంభోత్సవం

### పాల్గొన్న మంత్రి కేటీఆర్, మహమూద్ అలీ, కొప్పుల ఈశ్వర్







**జగిత్యాల అక్టోబర్ 03 (ప్రజామంటలు):** శాంతి భద్రతల సంరక్షణలో దేశానికే ఆదర్శవంతంగా తెలంగాణ పోలీసింగ్ నిలుస్తుందని, సాంకేతికతను వినియోగించుకోవడంలో, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో తెలంగాణ పోలీసులు ముందంజలో ఉన్నారని, అదే విధంగా పోలీసు సంక్షేమ చర్యలో భాగంగా దేశానికి ఆదర్శవంతంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి కేటీఆర్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటీఆర్, హెూమ్ మంత్రి మహమూద్ అలీ తో కలిసి మంగళవారం ఘనంగా ప్రారంభించారు. అందులో భాగంగా మొదట పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన మహమూద్ అలీ అనతరం శిలాఫలకంను ప్రారంభించి, ఆఫీస్ రిబ్బన్ కట్ చేసి అత్యాధునికంగా నూతన సాంకేతికతతో నిర్మించిన నూతన జిల్లా పోలీస్ కార్యాలయంను వేద మంత్రాల మధ్య ప్రారంభోత్సవం చేశారు. గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న ఎస్పీ ఛాంబర్ ను సందర్శించి జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ని చైర్ లో కూర్చో బెట్టి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మంత్రి కేటీఆర్ ను మరియు హెూమ్ మంత్రి మహమూద్ అలీ ని, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత, ఎంపి వెంకటేశ నేత, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే లను పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి శాలువ, మెమెంటో తో సన్మానించారు. పోలీసు వ్యవస్థలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ మెరుగైన భద్రత వ్యవస్థను రాష్ట్రంలో నెలకొల్పడం జరుగుతుందని, తెలంగాణ పోలీసులకు ఆధునిక భవనాలు, మంచి వాహనాలు సాంకేతికతను వినియోగించుకునే విధంగా అవసరమైన అన్ని పరికరాలను అందించామని అన్నారు. రాష్ట్ర రాజధానికి 210 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతంలో సైతం ఆధునిక హంగులతో కూడిన భవనాలు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడే అంశంలో మనుషులు శాశ్వతం కాదని, వ్యవస్థలు మాత్రం శాశ్వతంగా నిలిచిపోతాయని, ప్రజలకు మేలు చేసే పాలసీలను, వ్యవస్థల ఏర్పాటులో తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, జిల్లా పోలీస్ కార్యాలయ భవనం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మల్టీ జోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత, పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, ఎమ్మెల్సీలు రమణ, భాను ప్రసాద్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, ఎమ్మెల్యేలు విద్యాసాగర్ రావు, సంజయ్ కుమార్, రవిశంకర్, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష , ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



పలు అభివృద్ధి పనులకు జగిత్యాల జిల్లా కేంద్రానికి మంగళవారం విచ్చేసిన ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కు స్వాగతం పలికి తిలకం దిద్ది షాలుతో సత్కరించిన జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ దంపతులు

# హమాలీబస్తీలో బస్తీబాట..




**సనత్ నగర్ అక్టోబర్ 03 (ప్రజామంటలు):** బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు బన్సీలాల్ పేట్ డివిజన్ పరిధిలోని హమాలి బస్తీలో మంగళవారం స్థానిక కార్పొరేటర్ కురుమ హేమలత లక్ష్మీపతి, బీఆర్ఎస్ పార్టీ పద్మారావు నగర్ ఇంచార్జ్ గుర్రం పవన్ కుమార్ గౌడ్ డివిజన్ అధ్యక్షుడు ఎల్ వెంకటేశం రాజు స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. అక్కడి సమస్యలను బస్తీ వాసులను అడిగి తెలుసుకున్నారు. బస్తీ వాసుల అభ్యర్థన మేరకు హమాలి బస్తీలో లో ఉన్న కమ్యూనిటీ హాల్ లో గ్రౌండ్ ఫ్లోర్ బస్తీ దవఖానకు కేటాయించారని, మొదటి అంతస్తు అంగన్వాడికి కేటాయించారని బస్తీలో జరిగే శుభ కార్యక్రమాలకు ఇబ్బందిగా ఉందని స్థానికులు తెలిపారు. రెండవ అంతస్తు నిర్మించి బస్తీకి అందజేయాలని బస్తీ వాసులు కోరడంతో వెంటనే ఈ సమస్యను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి రెండో అంతస్తు మంజూరు ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అక్కడి నుండి బాపూజీ నగర్ లో పర్యటించారు. కాలనీలో ఉన్న పురాతన కమ్యూనిటీ హాల్ శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవనాన్ని నిర్మించి అందించాలని భక్తివాసులు కోరడంతో వెంటనే అధికారుల దృష్టికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట జీహెచ్ఎంసి ఎలక్ట్రిసిటీ వాటర్ ఫాల్స్ డిపార్ట్మెంట్, అధికారులు ఉన్నారు.

## ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ ఓబిసి అధ్యక్షునిగా గొడిశాల నరేష్ గౌడ్



**ఎల్కతుర్తి అక్టోబర్ 03 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఓబీసీ చైర్మన్ బొమ్మతి విక్రమ్, టీపీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి. అనంతరం గుడిశాల నరేష్ గౌడ్ మాట్లాడుతూ.... నా నియమకానికి సహకరించిన నన్ను ఎంతగానో ప్రోత్సహించిన. ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ నాయకులు మరియు మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, శనిగార వెంకటేష్, పాక రమేష్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పెండ్యాల తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు సుఖినే సంతాజీ, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు వెల్తురు రత్నాకర్, నాపై నమ్మకం ఉంచిన పెద్దలందరికీ పేరుపేరునా నమస్కారాలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ మండలంలో పునికి పుచ్చుకోవడానికి క్రమశిక్షణ గల కార్యకర్తగా ఇంకా ఎంతగానో ముందుకు తీసుకు వెళ్ళడానికి కృషి చేస్తానని మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

## 8న జనగామలో ఏఐటియుసి భవన నిర్మాణ కార్మికుల గర్జన సభకు తరలి రండి

### మాజీ ఎమ్మెల్యే, ఏఐటియూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్. రాజారెడ్డి



**జనగామ అక్టోబర్ 03 (ప్రజామంటలు):** అక్టోబర్ 8వ తేదీ ఆదివారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు జనగామ ప్రిస్టన్ గ్రౌండ్ లో ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక గర్జన సభకు వేలాదిగా తరలిరావాలని ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు సిహెచ్ రాజారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం జనగామ లోని గబ్బెట గోపాల్ రెడ్డి భవన్ లో భవన నిర్మాణ కార్మికుల గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక రంగాల జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజారెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే వ్యవసాయ రంగం తరువాత భవన నిర్మాణ కార్మికులకు రెండో ఉపాధిగా మారిందని, రెక్కల కష్టం మీద ఆధారపడి బ్రతుకుతున్న ఈ కార్మికుల సమస్యల సాధన కోసం పోరాటాలే మార్గమని, అందులో భాగంగానే జనగామలో భవన నిర్మాణ కార్మికుల గర్జన సభ ఏర్పాటు చేశామని రాజారెడ్డి అన్నారు.ఈ బహిరంగ సభలో కార్మిక నేతలైన సిపిఐ మాజీ శాసనసభాపక్ష నేత చాడ వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, రాష్ట్ర కార్యదర్శి బి. వెంకటేశం, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉజ్జయిని రత్నాకర్ రావు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారబోయిన ప్రవీణ్ కుమార్ హాజరవుతున్నారని రాజారెడ్డి తెలిపారు. రెక్కల కష్టం మీద ఆధారపడి అడ్డ కూలీలుగా మారి కుటుంబ జీవితాలను ఎంతో కష్టంగా గడుపుతున్న భవన నిర్మాణ కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు విద్య వైద్యం అందక ఎంతో దుర్భరమైన జీవితాలు గడుపుతున్న వీరికి ఏఐటియుసి ఎంతో అండగా ఉండి వారి తరపున అనేక రకాల పోరాటాలు చేసి తుదకు వారికి ఒక సంక్షేమ బోర్డును సాధించామని, ఆ సంక్షేమ బోర్డు ద్వారా కొన్ని సంక్షేమ పథకాలు అందుతున్నప్పటికీ నేడు పెరుగుతున్న జీవన ప్రమాణాలకు పెరుగుతున్న ధరలకు ఏమాత్రం సరిపోవటం లేదని,అందువలన తిరిగి సంక్షేమ పథకాల ఆర్థిక సహాయాన్ని పెంచుట కొరకు మరిన్ని సమస్యలు సాధించుట కొరకు భవన నిర్మాణ కార్మికుల గర్జన సభ ఇంతగా ఉపయోగపడుతుందని, ప్రతి గ్రామము నుండి కార్మికులు పెద్ద సంఖ్యలో తల్లి రావని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు పాతూరి సుగుణమ్మ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది సాయన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళపల్లి జనార్ధన్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు రావుల సదానందం, జువారి రమేష్, జీడి ఎల్లయ్య, సుద్దాల యాదగిరి, అబ్రహం, కేమిడి మల్లయ్య చామకూర యాకూబ్, గూడెల్లి రాజు, లింగాల రాములు దండవుల రాజు నార్లపురం అంజయ్య దేవరాజుల కనకయ్య, తోడి వేణుబాబు, పాకాల స్వామి, నిజావత్ విజయ కొట్టి రజిత, చింతల స్వరూప, గుడిశాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి మండలంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు పర్యటన వివరాలు



**ఎల్కతుర్తి అక్టోబర్ 03 (ప్రజామంటలు):** ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ పర్యటన వివరాలు...ఎల్కతుర్తి మండలం కేశవపూర్ గ్రామం నుండి గంటూర్ పల్లి వరకు బిటి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన. ప్రారంభించారు. కేశవపూర్ గ్రామం నుండి రామక్రిష్ణపూర్ వరకు బిటి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం. ప్రారంభించారు. కేశవపూర్ గ్రామం నుండి అంబాల వరకు బిటి రోడ్, వంతెన నిర్మాణానికి భూమిపూజ, శంకుస్థాపన చేశారు. కేశవపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. కేశవాపూర్ గ్రామంలో పల్లె దవాఖానను ప్రారంభించారు. కేశవాపూర్ గ్రామంలో గౌడ సంఘం భవనాన్ని ప్రారంభించారు. ఎల్కతుర్తి మండల నాయకులు ఎంపీపీ మేకల స్వప్న సింగల్ విండో చైర్మన్ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగడ నగేష్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు సర్పంచుల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు, సీనియర్ నాయకులు లోకిని సూరయ్య, గొల్ల మహేందర్, వెల్తురు స్వామి పిట్టల మహేందర్, ఎల్కతుర్తి ప్రెసిడెంట్ జంగం రాజు తదితరులు పాల్గొన్నారు.

## సెకండరీగ్రేడ్ టీచర్స్‌కి ప్రమోషన్స్ చేపట్టాలి




**కొడిమ్యాల అక్టోబర్ 03 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో ని తిరుమలా పూర్ లో రాష్ట ప్రభుత్వం స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్స్ ఇవ్వకుండా బదిలీలు చేపట్టాలని నిర్ణయించడంతో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. కొన్ని సంత్సరాల కాలంగా పదోన్నతి లేకుండా సెకండరీ గ్రేడ్ టీచర్ లు ఉన్నారని, కోర్టు లో రివ్యూ పిటిషన్ వేసి హైకోర్టు అనుమతి తీసుకుని ప్రమోషన్స్ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలపూర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జ్యోస్నా దేవి, మాజీ ప్రధానోపాధ్యాయులు ఐలయ్య, రాంసాగర్ మాజీ ప్రధానోపాధ్యాయులు అంజయ్య, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ రెడ్డి, ఏనుగు ఆదిరెడ్డి, గుడి భూపతి రెడ్డి, దీకొండ శ్రీధర్, శంకర్, ఉపాధ్యాయులు సరిత, ప్రశాంత్, కిషోర్, లక్ష్మి నారాయణ, చక్రధర్, రజిత,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఐటీ శాఖ మంత్రి కేటీఆర్





**జగిత్యాల అక్టోబర్ 03 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయం, 3720 డబుల్ బెడ్ రూం ఇండ్ల ప్రారంభోత్సవం, 4.5 కోట్ల తో నిర్మించిన సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హోమ్ మంత్రి మహమూద్ అలీ, ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ,భాను ప్రసాద్ రావు తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, ఎంపి వెంకటేష్ నేత, ఎమ్మెల్యే లు విద్యాసాగర్ రావు, సుంకేరవిశంకర్, బాల్క సుమన్, జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష, ఎస్పీ భాస్కర్, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, లైబ్రరీ ఛైర్మెన్ డా చంద్ర శేఖర్ గౌడ్, జిల్లా ఆర్ బి ఎస్ ఛైర్మెన్ చీటీ వెంకట్ రావు, మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశం గౌడ్, మాజీ మార్క్ ఫెడ్ ఛైర్మెన్ లోక బాపు రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ప్రజాప్రతినిదులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి పట్టణంలో ఏసీబీ దాడులు

**మెట్ పల్లి అక్టోబర్ 03 (ప్రజామంటలు):** మెట్ పల్లి రెవిన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి మేడిపల్లి గ్రామానికి చెందిన బద్దం శంకర్ అనే వ్యక్తి నుండి 15 వేల రూపాయలు డిమాండ్ చేస్తూ, డబ్బులు తీసుకుంటూ పట్టుబడ్డ ఆర్.ఐ. తిరుపతి, అసిస్టెంట్ ప్రవీణ్. మెట్ పల్లి తహసీల్దార్ కార్యాలయంలో విచారణ చేపట్టిన ఏసీబి అధికారులు. భూమి నాలా విషయంలో లంచం డిమాండ్ చేయడంతో ఏసీబీని ఆశ్రయించిన బాధితులు.



## ఉద్యోగులను, పెన్షనర్ లను తీవ్ర నిరాశకు ఈ ప్రభుత్వం గురి చేసేంది

### డిటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏబూసి శ్రీనివాస్




**జమ్మికుంట అక్టోబర్ 03 (ప్రజామంటలు):** ఉద్యోగ, ఉపాధ్యాయు లకు, మరియు పెన్షనర్లకు, రావలసిన 3 డిఏలు దాదాపు 10%ఉంది. నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు. ఐఆర్ 5% మాత్రమే ప్రకటించి, ఉద్యోగులను, పెన్షన్లను తీవ్ర నిరాశకు గురి చేయడం జరిగింది. వాస్తవానికి పిఆర్సి గడవు, 2023జూన్ 30తో ముగిసింది. జూలై 1 నుండి కొత్త పిఆర్సి ని అమలు చేయాలి.అలా చేయకుండా గతంలో ఎన్నడు లేని విధంగా, అతి తక్కువ 5% ఐఆర్ ప్రకటించి, ఉద్యోగుల సంక్షేమం కోసమే మా ప్రభుత్వం అని చెప్పడం చాలా ఛోచనీయం, మాకు రావలసిన పెండింగ్ డీఏలు మూడు వెంటనే విడుదల చేయాలి. గత పిఆర్సి బకాయిలను వెంటనే మంజూరు చేయాలి. ఇ కుబేరులో ఉన్న, బకాయి బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, ఐఆర్ 15% పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

## సర్వాయి పాపన్న, మోకు దెబ్బ గౌడ సంఘం

### రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గండి రంజిత్ కుమార్ గౌడ్

**జమ్మికుంట అక్టోబర్ 03 (ప్రజామంటలు):** సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కె వీరస్వామి గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గండి రంజిత్ కుమార్ గౌడ్ని నియమిస్తూ నియామక పత్రాన్ని జారీ జేశారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల డిమాండ్ల కోసం గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తానని తెలపడం జరిగింది గతంలో జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న హక్కులకై ఉద్యమం చేసిన సంఘటనలు ఉన్నాయని రంజిత్ కుమార్ గుర్తు చేశారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపైనే ప్రభుత్వా నికి సంబంధిత ఎక్సైజ్ శాఖ మంత్రికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని తెలిపారు.



# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



**జమ్మికుంట అక్టోబర్ 03 (ప్రజామంటలు):** రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన రైతాంగ చారిత్రాత్మక పోరాట ఉద్యమ కారులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లిఖితపూర్వక హామీలు వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. లకింపూర్, కేరి ఘటన కు నిరసనగా రాష్ట్ర వ్యాప్త బ్లాక్ డేలో బాగంగా మంగళవారం స్థానిక గాంధీ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ.. లకింపూర్ కెరిలో నలుగురు రైతులు ఒక విలేకరి మరణానికి కారణమైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు ఆశీష్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల పైన పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, రైతాంగానికి ఇచ్చినటువంటి లిఖిత పూర్వక హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ నడిబొడ్డున చేసిన చారిత్రాత్మక రైతు పోరాటంలో అమరులైన 700 మందికి పైగ మరణించిన రైతు కుటుంబాలకు ఒక్కొ కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు విత్తన చట్టాన్ని పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు దేశవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 55 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు నెలకు 5000 రూపాయల పెన్షన్ వెంటనే ప్రకటించాలని రాబోయే ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వారి సమస్యలను పరిష్కరించాలని , హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామి నాథన్ సంస్మరణ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. చారిత్రాత్మక రైతు పోరాటంలో లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు చేయని పక్షంలో భవిష్యత్తులో రైతాంగాన్ని సంఘటితం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాట నిర్వహిస్తామని హెచ్చరించారు. అర్హులైన రైతు కుటుంబాలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు శీలం అశోక్, జిల్లా కోశాధికారి కోశాధికారి బాసిర సంపత్ రావు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, నాయకులు దండిగారి సతీష్, శ్రీకాంత్, కన్నం సదానందం, కిషోర్, రాజ కుమారి, లింగారెడ్డి, సురేష్ సమ్మయ్య, రాజ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (04-10)_times of varha main (13-2).qxd 10/4/2023 1:37 AM Page 6



# నర్సుల జీతాల పెంచే వరకు పోరాడుదాం

### ఏఐటీయూసీ నాయకుల పిలుపు



**సికింద్రాబాద్ అక్టోబర్ 03 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బంది జీతాల పెంచే వరకు పోరాటం ఆపేది లేదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎం. యూసుఫ్, ఎం. నర్సింహాలు పేర్కొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని గత 10 రోజులుగా గాంధీ ఆసుపత్రిలో ఆందోళన చేస్తున్న ఔట్ నర్సింగ్ నర్సులకు సంఘీభావంగా వారు మంగళవారం గాంధీని సందర్శించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ కరోనా పాండమిక్ లో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి సేవలు అందించిన నర్సుల పట్ల ప్రభుత్వం ఇలా కర్కశంగా వ్యవహరించడం తగదన్నారు. గత 10 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గతంలో ఉన్న రూ 35 వేల జీతాన్ని రూ 25 వేలకు తగ్గించడం సరికాదన్నారు. వెంటనే జీతాలను పెంచాలని, రెగ్యులరైజ్ చేయాలని, పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని ఎం. యూసుఫ్, ఎం. నర్సింహాలు డిమాండ్ చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొ. రాజారావు ను కలిసి నర్సుల సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది బి. మేఘమాల, బి. ప్రమీల, బి. ఇందిర, జి. సబితా, జీహెచ్. లక్ష్మీ, సుందరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదిత్యారెడ్డి జన్మదిన వేడుకలు

### వందలాది మందికి అన్నదానం



**సనత్ నగర్ అక్టోబర్ 03 (ప్రజామంటలు):** టీపీసీసీ మెంబర్, మేనిఫెస్టో కమిటీ మెంబర్ మర్రి ఆదిత్యారెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం బన్సీలాల్ పేట డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జబ్బర్ కాంప్లెక్స్, సీసీ నగర్ లో కేకును కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. అలాగే వేలాది మందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ ఎన్.విఠల్, నాయకులు డా. శివకుమార్ లాల్, ఓరం ప్రియాంక, మనీషా, రజనీ ప్రియ, సీపీ శంకర్, వీఎస్. నారాయణ, కృష్ణ ముదిరాజ్, వేద ప్రకాశ్ యాదవ్, బస్వరాజ్, శ్రీనివాస ముదిరాజ్, సి. సురేశ్, బీ. రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ స్టేట్ మీట్ కు రౌణక్, సునీత్ కుమార్ ఎంపిక



**జనగామ అక్టోబర్ 03 (ప్రజామంటలు):** జనగామ ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల జనగామలో ఎంపిసి సెకండ్ ఇయర్ చదువుచున్న జగడంపల్లి రౌణక్ అండర్ 18 హమ్మర్ త్రో విభాగంలో తృతీయ స్థానాన్ని పొంది బ్రోంజ్ మెడల్ సాధించగా, ఏఇటి ఫస్ట్ ఇయర్ చదువుతున్న గుల్లారి సునీత్ కుమార్ అండర్ 16 విభాగంలో షాట్ పుట్ లో ప్రథమ స్థానం పొంది గోల్డ్ మెడల్, హమ్మర్ త్రో విభాగంలో ద్వితీయ స్థానం పొంది సిల్వర్ మెడల్ ఇటీవల కరీంనగర్ నిర్వహించిన సౌత్ జోన్ స్టేట్ లెవెల్ టోర్నమెంట్ లో ప్రతిభ కనబరిచారు. ఈనెల 20న సూర్యాపేటలో జరిగే జూనియర్ నేషనల్ మీట్ కి సెలక్షన్ అయిన రౌణక్, సునీత్ కుమార్ కి మరియు కాలేజీ స్పోర్ట్స్ ఇంచార్జి మరిపెల్ల రవిప్రసాద్ కు కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మహమ్మద్ ఆఫ్జాల్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జి మరిపెల్ల రవిప్రసాద్ మాట్లాడుతూ.... ఈనెల 20న సూర్యాపేటలో జరిగే జూనియర్ నేషనల్ మీట్ లో కూడా ఉత్తమ ప్రతిభ కనపరిచి అంతర్జాతీయ స్థాయికి సెలక్షన్ కావాలని కోరారు. జాతీయ స్థాయి సెలక్షన్ కి సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ వస్కుల శ్రీనివాస్, అధ్యాపకులు శేఖర్, శతి నందిని పటేల్, గణేష్, కాపర్తి శ్రీనివాస్, తిరుమల్లేష్, మధు, శిరీష మరియు తోటి విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## ఎన్నికల సిబ్బందికి ముందస్తు శిక్షణ తరగతులు



**జనగామ అక్టోబర్ 03 (ప్రజామంటలు):** జనగామ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అధ్యక్షతన రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, అంచనాల వ్యయం, వీడియో సర్వే లైన్ సిస్టం, అనుమతుల మంజూరు, చెక్ పోస్టుల నిర్వహణ, తదితర అంశాలపై సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బందికి ముందస్తు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ, ఎన్నికల విభాగం కు సంబంధించి ప్రతి విభాగానికి ఒక నోడల్ అధికారిని నియమించి ఇప్పటికే పాలు ధాఫాల్లో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని మాస్టర్ ట్రేనర్స్ ద్వారా సంబంధిత విభాగానికి సంబంధించి అనుసరించాల్సిన వ్యూహం, ఎన్నికల నిబంధనల ప్రకారం ఎలా విధులు నిర్వహించాలో చెక్పోస్టుల నిర్వహణ సీజింగ్, తదితర అంశాలపై సుదీర్ఘ శిక్షణ సమావేశం నిర్వహించారు జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని విభాగాల సిబ్బంది సిద్దంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జనగామ స్టేషన్ ఘన్పూర్ పాలకుర్తి, ఈఆర్వోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, ఏఈఆర్ఓ లు పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## అక్టోబర్ 7న చలో అలంపూర్



**జనగామ అక్టోబర్ 03 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన అక్టోబర్ 7 నుండి అలంపూర్ నుండి ప్రారంభమయ్యే మాదిగల విశ్వరూప మహాపాదయాత్ర వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, మాదిగ ఎంప్లాయ్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి చెప్పాల ప్రసాద్ మాదిగలు పాల్గొని మాట్లాడుతూ.... ఎస్సి వర్గీకరణ సాధన కోసం పాదయాత్రతో పల్లెల్ని ఏకం చేసి పాలకుల మోసాన్ని ఛేదించి జాతికి విజయాన్ని అందించేలా అన్ని విధాలుగా జాగృతం చేయడానికే పాదయాత్ర చేపట్టడం జరుగుతుందని, శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్తో మాదిగ మాదిగ ఉప కులాల ప్రజల్ని ఒక తాటి మీదికి సామాజిక న్యాయ యుద్ధాన్ని తీవ్రతరం చేసేందుకే మందకృష్ణ మాదిగ మాదిగల మహా పాదయాత్ర చేస్తున్నారని, ఆ పాదయాత్రను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. విద్యా, ఉద్యోగాల్లో న్యాయమైన వాటా కోసం మాదిగ, ఉపకులాల భవిష్యత్ కోసం, సామాజిక న్యాయం అమలు కోసం సుదీర్ఘ పోరాటానికి ముగింపు కోసం మంద కృష్ణ మాదిగ మహా పాదయాత్రలో భాగమై అడుగులలో అడుగు వేసి ఆశయ సాధనలో అండగా ఉండెందుకు అక్టోబర్ 7న అలంపూర్ కు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంయస్పీ సీనియర్ నాయకులు నిర్మల భాస్కర్ మాదిగ కొడిదేటి కుమార్ మాదిగ, గువ్వల రవి మాదిగ, సందేన రవీందర్ మాదిగ, జెరిపోతుల సుధాకర్ మాదిగ, నలిమెల నాగరాజు మాదిగ, మచ్చ అబ్బయ్య మాదిగ,రంగు శ్రీను గౌడ్ విహెచ్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిర్రు నగేష్ మాదిగ, విహెచ్పిఎస్ నాయకులు గడ్డం సోమరాజు మాదిగ, నర్సింగ రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు కంతి రాము మాదిగ, బాల నరసయ్య, కర్రె భాస్కర్, యాదగిరి సోమయ్య పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం



**జనగామ అక్టోబర్ 03 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ జనగామ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు స్వీకరించిన వనబోజు స్రవంతి టీచర్ కు వెంకిర్యాల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎస్ఎంసి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి హెడ్మాస్టర్ దూడల రమేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ కీర్తి లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ.... అంకితభావంతో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు ఉంటుందని అన్నారు. సాంప్రదాయ విద్యతో పాటు నైతిక వినూత్న బోధనకు కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం లలిత, విద్యారాణి, జగదాంబ, స్వరూప, పంచాయతీ సెక్రెటరీ దివ్యా రెడ్డి, కారోబార్ రామగుండం రామ నర్సయ్య, ఆయాలు ఎలేంద్ర, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆమడ దూరం "జనగామ మున్సిపాలిటీ"



**జనగామ అక్టోబర్ 03 (ప్రజామంటలు):** జనగామ మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, జనగామ మున్సిపాలిటీలో ఒక్క పార్కును కూడా బాగు చేయలేని ఘనత మున్సిపల్ చైర్మన్, కమిషనర్ అని సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ విమర్శించారు. జనగామ పట్టణం ఒకటో వార్డు అంబేద్కర్ నగర్ లో సీపీఎం శాఖ సమావేశం ముష్పట్ల జయ తేరాల అండాలు అధ్యక్ష వహించగా జోగు ప్రకాష్ సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య, కళ్యాణం లింగం, పార్టీ నాయకులు ఎర్ర రజిత, కళ్లెపు జ్యోతి, కాదునూరి సమ్మక్క, నీల దానమ్మ, ఉపేంద్ర, మంజుల, గీతా కౌర్, రజనీ కౌర్, ఇందిరా లక్ష్మి జయ, ఈ యాకన్న స్వామి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నేలపోగుల గ్రామ కమిటీ

### యూత్ కమిటీ ఎన్నిక



**జనగామ అక్టోబర్ 03 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం నేలపోగుల ఎంపీటీసీ సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి గుగ్గిల్ల నర్సయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ యూత్ కమిటీ ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా గైని ప్రవీణ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఉపాధ్యక్షులుగా జోగు ఆంజనేయులు, కార్యదర్శిగా గొలనకొండ నాగరాజు, కోశాధికారిగా భాకి అశోక్, సహాయ కార్యదర్శిలుగా గుగ్గిళ్ళ సతీష్, గుగ్గిళ్ళ ప్రభా కర్, కార్యవర్గ సభ్యులుగా ఆకుల సత్తయ్య, మైల ఉప్పలయ్య, గోగు కొమురయ్య, చిరుపాటి కుమార్ గౌరవాధ్యక్షులుగా గుగ్గిళ్ళ అబ్బాయిలు, సిద్ధిని పరశురాములు ఎన్నుకున్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మల రాజు ఉపాధ్యక్షులుగా పన్నీరు అరుణ్ ఎన్నుకున్నారు. వీరి ఎన్నికకు సహకరించిన నేలపోగుల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మహిళా నాయకులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## మా భూములు మాకేనని కలెక్టరేట్ ముందు

# పాలకుర్తి దళితుల ధర్నా

**జనగామ అక్టోబర్ 03 (ప్రజామంటలు):** దళితులకు ఇచ్చిన అసైన్ భూములను లాక్కోవొద్దని, మా భూములు మాకేనని పాలకుర్తి దళిత కుటుంబాలు నినదించాయి. మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిపాలన అధికారికి వినతి పత్రాన్ని అందించారు. ఈ ధర్నాకు బహుజన కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు గుమ్మడి రాజుల సాంబయ్య, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా దళిత కుటుంబాలు మాట్లాడుతూ.... 50 ఏళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూముల్ని ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం గుంజుకుంటుందని ఆరోపించారు. 50 కుటుంబాలకు పైగా ప్రభుత్వ అసైన్ భూముల్లో పంటలు సాగు చేసుకుని జీవిస్తున్నామని, వివిధ కుల సంఘాల కోసం, ఫంక్షన్ హాల్స్ కోసం, కుల సంఘాల దేవాలయాల కోసం దళితుల భూములు లాక్కోవడం అన్యాయమని తెలిపారు. దళితుల జీవన ఉపాధిపై, ఆత్మ గౌరవంపై దాడి చేయడం సరికాదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలవడం కోసం దళితుల భూముల్ని బీసీ కులాలకు ఏరగా చూపి కులాల మధ్య చిచ్చు రేపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు ఎడవల్లి సోము, గాదెపాక సూరమ్మ, గాయాల నాగమణి, గాదెపాక ఎల్లమ్మ, గాయాల మంజుల, గాయాల సమ్మయ్య, గాదేపాక సోమన్న, 30 దళిత కుటుంబాలు పాల్గొన్నారు.



### దళితులు ఆత్మగౌరవంతో బతకడం వారికి ఇష్టం లేదు :

గుమ్మడి రాజుల సాంబయ్య అధ్యక్షులు, బహుజన కులాల ఐక్యవేదిక పాలకుర్తిలో జనగామ రోడ్డుకు వచ్చే మార్గంలో విలువైన భూములు దళిత కుటుంబాలకు ఉన్నాయని అక్కసుతో ఆ భూములను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు. దళితులు ఆత్మగౌరవంతో బతకడం కొద్దిమంది అగ్రకులస్తులు సహించలేకపోతున్నారు. దళితులకు బీసీల మధ్య చిచ్చు పెడుతూ భూములు లాక్కోవాలని చూడడం సరికాదు. జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపి భూములను లాక్కోకుండా చూడాలి. మంత్రి దయాకర్ రావు వాస్తవాలను తెలుసుకోవాలి. భూమి జోలికి రావద్దు.

### దళితుల భూములు లాక్కోవద్దు:

### సీపీఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి, మామిండ్ల రమేష్ రాజా

గత 50 ఏళ్లుగా సాగులో ఉంటున్న దళితుల భూములను లక్కోవడం దుర్మార్గం. ఎన్నికల కోసం ఓట్ల కోసం కుల సంఘాల భవనాలకు స్థలాలు, దేవాలయాలకు, ఫంక్షన్ హాల్ లకు దళితుల భూముల్ని తీసుకునే ప్రయత్నం చేయడం మానుకోవాలి. ప్రభుత్వ జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజీల కోసం, ప్రభుత్వ కార్యాలయాల కోసం స్థలాలు లేవంటున్నారు. కానీ, ఎన్నికలు వచ్చేసరికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు భూములను ఎరగా వేస్తున్నారు. పాలకుర్తి భూములను సమగ్రంగా సర్వే చేయాలి. మిగులు భూమి తేల్చాలి.

## బిజెపి ప్రభుత్వ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై నల్లబ్యాడ్జీలతో నిరసన

**జనగామ అక్టోబర్ 03 (ప్రజామంటలు):** కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలని, లక్కింపూర్ కేరిలో రైతులపై కార్లు నడిపి చంపిన కేంద్ర సహాయ మంత్రి అజయ్ మిశ్రా తనయుడు ఆశిష్ మిశ్రాను కఠినంగా శిక్షించాలని, అజయ్ మిశ్రాను మంత్రివర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ జనగామ జిల్లా కేంద్రం చౌరస్తా అంబేద్కర్ సెంటర్లో సిఐటియు ఏఐఏడబ్ల్యూ, ఏఐకేఎస్ జిల్లా కమిటీల అధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మోకు కనకారెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా మండల నాయకులు పోతుకునూరి ఉపేందర్, రామావత్ మీట్యా నాయక్, సుంచు విజేందర్, బూడిది ప్రశాంత్, మంగ బీరయ్య చీర శ్రీనివాస్, చిదిరాల ఉపేందర్, గంగర బోయిన మల్లేష్ రాజ్, కడారి శ్రీను, జి. సుధాకర్, ఎన్ కుమార్, పి. రవి, కే యాకన్న, పి. భాస్కర్, బి. సోముమల్లయ్య, ఎన్. రమేష్, ఉప్పలయ్య, సందీప్ పాల్గొన్నారు.



prajamantalau daily pages (04-10)_times of varha main (13-2).qxd 10/4/2023 1:37 AM Page 7



# స్కిన్‌కేర్ బ్రాండ్ ప్రారంభించిన నయనతార

‘దీపం ఉండగానే ఇళ్లు చక్కదిద్దుకోవాలనే’ సామెత ఉందనే విషయం తెలిసిందే. అయితే ఈ సామెత వాళ్లకు సరిగ్గా సరిపోతుంది. మరీ ముఖ్యంగా హీరోయిన్లకు ఈ సామెత్ పర్‌ఫెక్ట్ సూట్ అవుతుంది. అవకాశాలు, పాపులారిటీ ఉన్నప్పుడే నాలుగు రాళ్లు వెనకేసుకోవాలని చూస్తుంటారు. అందుకోసమే లతో షాప్ ఓపెనింగ్స్, యాడ్స్‌లో నటించడం లాంటివి చేస్తుంటారు. అయితే ఈ మధ్య కాలంలో వ్యాపార రంగంలోకి అడుగుపెడుతోన్న వారి సంఖ్య కూడా రోజురోజుకీ పెరిగిపోతోంది. ఒకప్పుడు కేవలం హీరోలకే పరిమితమైన ఈ ట్రెండ్‌ను ఇప్పుడు హీరోయిన్లు సైతం ఫాలో అవుతున్నారు. బాలీవుడ్ నుంచి మొదలు సౌత్ నటీమణుల వరకు సొంతంగా వ్యాపార రంగంలోకి అడుగుపెడుతున్నారు. వ్యాపారంలో తమదైన ముద్ర వేసుకుంటూ దూసుకుపోతున్నారు. ఇలాంటి నటీమణుల జాబితాలో అందాల తార నయనతార మొదటి వరుసలో ఉంటారు. ఇప్పటికే ఎన్నో రకాల బ్రాండ్స్‌ను లాంచ్ చేసిన నయన తార తాజా మరో కొత్త వ్యాపారంలోకి అడుగుపెట్టిది. నటి నయనతార ఇటీవల తల సొంత స్కిన్‌కేర్ బ్రాండ్‌ను లాంచ్ చేసింది. 9 స్కిన్ పేరుతో మొదలు పెట్టిన ఈ వ్యాపారానికి సంబంధించిన వివరాలను గత వారం సోషల్ మీడియా వేదికగా తన అభిమానులతో పంచుకుంది. సెప్టెంబర్ 29న నయనతార 9స్కిన్ పేరుతో స్కిన్ కేర్ బ్రాండ్‌ను ప్రారంభించింది. అయితే ఇప్పుడిదే నయనకు తలనొప్పిగా మారింది. ఈ బ్రాండ్‌కు సంబంధించి సోషల్ మీడియాలో ఆమెకు తీవ్ర నెగిటివిటీ ఎదుర్కోవాల్సి వచ్చింది. కొంతమంది నెటిజన్లు నయనతారను ట్రోల్ చేస్తున్నారు. 9స్కిన్ ప్రమోషన్స్‌లో భాగంగా నయనతార ఫొటో షూట్ ఇప్పుడు వివాదానికి కారణంగా మారింది. స్కిన్ కేర్ బ్రాండ్‌ను ప్రమోట్ చేసే సమయంలో అంత మేకప్ వేసుకోవడం అవసరమా.? అంటూ కొందరు నెటిజన్లు కామెంట్స్ చేశారు. నయనతార బ్రాండ్ కంటే తనను తాను ఎక్కువగా ప్రమోట్ చేసుకునేలా ఫొటో ఉందంటూ మరో యూజర్ స్పందించారు. ఇక మరో యూజర్ స్పందిస్తూ మీరు మేకప్ వేసుకోకుండా బ్రాండ్‌ను ప్రచారం చేయలేరా.? అని ప్రశ్నించాడు. నయనతార ప్రారంభిచిన ఈ స్కిన్‌కేర్ బ్రాండ్ నుంచి ప్రస్తుతం కేవలం 5 ఉత్పత్తులు మాత్రమే ప్రారంభించారు. వీటి ధర రూ. 1000 నుంచి రూ. 1500 వరకు ఉన్నాయి. దీనిపై కూడా నెటిజన్లు పలు రకాలుగా స్పందిస్తున్నారు.

ఇదిలా ఉంటే నయనతార తన సొంత బ్రాండ్‌ను ప్రారంభించడం ఇదేతొలిసారి కాదు, గతంలోనూ బ్యూటీ ప్రొడక్ట్ ద్వారా బిజినెస్ రంగంలోకి అడుగుపెట్టింది నయన. ది లిప్‌బామ్ కంపెనీ అనే పేరుతో తన సొంత కంపెనీని ప్రారంభించింది. ఏది ఏమైనా నయనతార కొత్త బ్రాండ్ లాంచింగ్ ఈ బ్యూటీకి అనుకోని తలనొప్పి తెచ్చి పెట్టిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదిలా ఉంటే నయన తార కెరీర్ విషయాని కొస్తే ఈ బ్యూ టీ ప్రస్తుతం ఇరైవన్ అనే తమిళ చిత్రం లో నటిస్తోంది.






## షూటింగ్ కంప్లీట్ చేసుకున్న బాలయ్య..

చిరంజీవి కాలికి సర్జరీ కావడంతో మరికొన్ని రోజుల వరకు కెమెరా ముందుకు రాలేరు.. ఆర్టిస్టుల డేట్స్ లేక రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ షూటింగ్ మరోసారి వాయిదా పడింది..ప్రభాస్ కూడా ఫారెన్‌లోనే ఉన్నారు.. పవన్ మళ్లీ వారాహి యాత్రతో బిజీ అయిపోయారు. వీళ్లు మినహా హీరోలందరూ లొకేషన్‌లోనే ఉన్నారు. మరి వాళ్లెక్కడున్నారు.. ఏయే లతో బిజీగా ఉన్నారు.. షూటింగ్ అప్‌డేట్స్ ఏంటి చూద్దాం..! రాజకీయంగా బిజీగా ఉన్నా కూడా తన భగవంత్ కేసరి షూటింగ్ పూర్తి చేసారు బాలయ్య. ఈ వారమే షూటింగ్ పూర్తి కావడంతో.. ప్రశాంతంగా పాలిటిక్స్‌పై ఫోకస్ చేసారు ఈయన. రాజకీయంగా బిజీగా ఉన్నా కూడా తన భగవంత్ కేసరి షూటింగ్ పూర్తి చేసారు బాలయ్య. ఈ వారమే షూటింగ్ పూర్తి కావడంతో.. ప్రశాంతంగా పాలిటిక్స్‌పై ఫోకస్ చేసారు ఈయన. ప్రభాస్ ఇండియాలో లేకపోయినా ఆయన మూడు ల షూటింగ్స్ ఆగట్లేదు. ఓ వైపు శంకరపల్లిలో నాగ్ అశ్విన్ కల్కి.. అల్యూమీనియం ఫ్యాక్టరీలో మారుతి షూటింగ్ జరుగుతుండగా.. %=ఖీజ%లో సలార్ ప్యాచ్ వర్క్ జరుగుతుంది. నాగార్జున నా సామిరంగా షూటింగ్ వట్టి నాగులపల్లి నుంచి పోచంపల్లికి షిఫ్ట్ అయింది. దేవర షూటింగ్ అల్యూమీనియం ఫ్యాక్టరీలో జరుగుతుంది. అక్కడే కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు కొరటాల. మహేష్ బాబు, త్రివిక్రమ్ గుంటూరు కారం షూటింగ్ వారం రోజులుగా అన్నపూర్ణ సెవెన్ ఎకర్స్‌కు మారింది. ఇక అల్లు అర్జున్ పుష్ప 2 షూటింగ్ %=ఖీజ%లోనే జరుగుతుంది. ఉస్తాద్ రెండో షెడ్యూల్ పూర్తి చేసాక వారాహి యాత్రకు వెళ్లిపోయారు పవన్. విజయ్ దేవరకొండ, పరశురామ్ తిమ్మాపురం పరిసర ప్రాంతాల్లో.. గోపిచంద్, శ్రీను వైట్ల షూటింగ్ ఇటలీలో జరుగుతున్నాయి. హాయ్ నాన్న షూటింగ్ పూర్తి చేసిన నాని.. ఈ వారమే వివేక్ ఆత్రేయ షురూ చేసారు. దీని షూటింగ్ అల్యూమీనియం ఫ్యాక్టరీలో జరుగుతుంది. అంటే సుందరానికి తర్వాత ఈ కాంబో రిపీట్ అవుతుంది.

# రెండో వార్మప్ మ్యాచ్ కూడా వర్షార్పణం

ప్రపంచకప్-2023 కోసం టీమ్ ఇండియా సన్నాహాలకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. కేరళలోని తిరువనంతపురంలో జరగాల్సిన టీమిండియా రెండో వార్మప్ మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దయింది. అంతకుముందు గౌహతిలో టీమ్ ఇండియా వార్మప్ మ్యాచ్ కూడా రద్దయింది. టీమ్ ఇండియా తన సన్నాహాలను పరీక్షించుకోవడానికి ఇదే చివరి అవకాశం. కానీ, రెండు వార్మప్ మ్యాచ్‌లు వర్షంతో రద్దయ్యాయి. అక్టోబర్ 8న ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్‌తో భారత జట్టు ప్రపంచకప్‌లో తన ప్రయాణాన్ని ప్రారంభించనుంది. ప్రపంచకప్ అక్టోబర్ 5 నుంచి ప్రారంభం కానుంది. అక్టోబర్ 8న టీమ్ ఇండియా తొలి మ్యాచ్ జరగనుంది. దీని తర్వాత అక్టోబరు 11న ఢిల్లీలో ఆఫ్ఘనిస్థాన్‌తో తలపడనుంది. అక్టోబరు 15న పాకిస్థాన్‌తో, 19న పూణెలో బంగ్లాదేశ్, 22న ధర్మశాలలో న్యూజిలాండ్, 29న లక్నోలో ఇంగ్లండ్, నవంబర్ 2న ముంబైలో క్వాలిఫయర్ జట్టు శ్రీలంక, నవంబర్ 5న కోల్‌కతాలో దక్షిణాఫ్రికాతో టీమ్ ఇండియా తలపడనుంది. ఇక లీగ్ దశలో చివరి మ్యాచ్ నవంబర్ 11న బెంగుళూరులో క్వాలిఫైయర్ జట్టు నెదర్లాండ్స్‌తో తలపడనుంది.



### టీం ఇండియా వన్డే ప్రపంచకప్ 2023 పూర్తి షెడ్యూల్ ఇదే..

అక్టోబర్ 8: భారత్ - ఆస్ట్రేలియా - చెన్నై
అక్టోబర్ 11: భారత్ - ఆఫ్ఘనిస్తాన్ - ఢిల్లీ
అక్టోబర్ 14: భారత్ - పాకిస్థాన్ - అహ్మదాబాద్
అక్టోబర్ 19: భారత్ - బంగ్లాదేశ్ - పూణె
అక్టోబర్ 22: భారత్ - న్యూజిలాండ్ - ధర్మశాల
అక్టోబర్ 29: భారత్ - ఇంగ్లండ్ - లక్నో
నవంబర్ 2: భారత్ - శ్రీలంక - ముంబై
నవంబర్ 5: భారత్ - దక్షిణాఫ్రికా - కోల్‌కతా
నవంబర్ 12: భారత్ - నెదర్లాండ్స్ - బెంగళూరు.

ప్రపంచకప్‌లో పాల్గొనే భారత జట్టు- రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శ్రేయాస్ అయ్యర్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్, ఇషాన్ కిషన్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), శార్దూల్ ఠాకూర్, రవీంద్ జడేజా, కుల్దీప్ యాదవ్, ఆర్ అశ్విన్, మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీ. వన్డే ప్రపంచకప్ జట్టులోకి అశ్విన్ అనూహ్యంగా ఎంట్రీ ఇచ్చాడు. ముందుగా అక్షర్ పటేల్ ఎంపిక కాగా, ఆసియా కప్‌లో గాయపడ్డాడు. దీంతో ఆ టోర్నీ చివరి మ్యాచ్ ఆడకుండానే తప్పుకున్నాడు. ప్రపంచకప్ జట్టులోకి తిరిగి వస్తాడని అనుకున్నా.. అదీ కుదరలేదు. దీంతో అక్షర్ ప్లేస్‌లో రవిచంద్రన్ అశ్విన్ ఎంపికయ్యాడు.

# ఆసియా క్రీడల్లో పతకాల జోరు




## 60కి చేరిన భారత్ పతకాల సంఖ్య

ఆసియా క్రీడల్లో భారత్ పతకాల పంట పండిస్తోంది. ఇప్పటి వరకు ఇండియా 60 పతకాలు సాధించింది. అందులో 13 బంగారు పతకాలతో పాటు 24 రజత పతకాలు, 23 కాంస్య పతకాలను భారత క్రీడాకారులు గెలిచారు. అయితే పతకాల పట్టికలో మాత్రం భారత్ నాలుగో స్థానంలోనే కొనసాగుతోంది. అంతేకాకుండా ఈరోజు మొత్తం 7 పతకాలను కైవసం చేసుకుంది. తాజాగా.. 4ఐ400 మీటర్ల రేసులో భారత్ రజత పతకం సాధించింది. నిజానికి 4ఐ400 మీటర్ల రేసులో భారత్‌కు కాంస్య పతకం వచ్చింది. కానీ రిఫరీ శ్రీలంకపై అనర్హత వేటు వేశారు. దీంతో భారత్ కాంస్య పతకం కాస్త రజతానికి చేరుకుంది. 4 400 మీటర్ల రేసులో.. మిక్స్‌డ్ టీమ్ ప్లేయర్‌లు మహ్మద్ అజ్మల్, విద్యా రామ్‌రాజ్, రాజేష్ రమేష్, శుభా వెంకటేశన్ మూడవ స్థానంలో నిలిచారు. అంతకుముందు లాంగ్‌జంప్‌లో భారత మహిళా అథ్లెట్ ఎన్‌సీ సోజన్ రజత పతకాన్ని కైవసం చేసుకుంది. ఎన్‌సీ సోజన్ 6.63 మీటర్ల దూరం దూకి భారత్‌కు రజత పతకాన్ని అందించాడు. ఇదిలా ఉంటే.. నేటి ఆట ముగిసే వరకు తేజస్విన్ శంకర్ 4260 పాయింట్లతో డెకాథ్లాన్‌లో అగ్రస్థానంలో ఉన్నాడు. ఈరోజు ప్రారంభంలో స్కేటర్లు 2 కాంస్య పతకాలను గెలుచుకున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం టేబుల్ టెన్నిస్ మహిళల డబుల్స్ ఈవెంట్‌లో కాంస్యం సాధించింది. ఇదిలా ఉంటే.. భారత హాకీ జట్టు బంగ్లాదేశ్‌ను 12-0తో ఓడించింది. తద్వారా భారత హాకీ జట్టు సెమీఫైనల్‌కు చేరుకుంది. హర్మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలోని భారత జట్టు ఆడిన 5 మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించింది. సెమీ ఫైనల్స్ ఆడేందుకు భారత జట్టు మంగళవారం రంగంలోకి దిగనుంది. సెమీస్‌లో భారత జట్టుకు ఆతిథ్య చైనా నుంచి సవాల్ ఎదురుకావచ్చు. అంతే కాకుండా.. భారత క్రికెట్ జట్టు తన మొదటి మ్యాచ్ ఆడనుంది. భారత క్రికెట్ జట్టు తొలి మ్యాచ్‌లో నేపాల్ తో తలపడనుంది.




# చరిత్ర సృష్టించిన యశస్వీ జైశ్వాల్

ఆసియా క్రీడలు 2023 పురుషుల క్రికెట్‌లో భాగంగా మంగళవారం ఉదయం నేపాల్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో యువ భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 203 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నేపాల్.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 179 పరుగులే చేయడంతో భారత్ సెమీస్‌కు దూసుకెళ్లింది. భారత్ విజయంలో యువ ఓపెనర్ యశస్వీ జైశ్వాల్ కీలక పాత్ర పోషించాడు. సూపర్ సెంచరీతో (100: 49 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సులు) టీమిండియాకు అద్భుత విజయాన్ని అందించాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచే యశస్వి జైస్వాల్ రెచ్చిపోయాడు. ఫోర్లు, సిక్సలతో భారత స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలో 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసిన యశస్వి.. 48 బంతుల్లో శతకం అందుకున్నాడు. యశస్వికి ఇదే తొలి అంతర్జాతీయ టీ20 సెంచరీ. ఈ సెంచరీ ద్వారా యశస్వి పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. ఆసియా క్రీడల్లో సెంచరీ చేసిన తొలి భారత ఆటగాడిగా అతడు రికార్డుల్లోకెక్కాడు. ఆసియా క్రీడల్లో ఇప్పటివరకు పురుషుల, మహిళలల క్రికెట్‌లో ఎవరూ ఈ ఘనత సాధించలేదు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యంత పిన్న వయస్సులో సెంచరీ చేసిన భారత ఆటగాడిగా యశస్వి జైస్వాల్ రికార్డుల్లో నిలిచాడు. 21 ఏళ్ల 9 నెలల 13 రోజుల వయస్సులో జైశ్వాల్ ఈ ఘనతను సాదించాడు. అంతకుముందు ఈ రికార్డు యువ ఓపెనర్ శుబ్‌మన్ గిల్ పేరిట ఉంది. గిల్ 23 ఏళ్ల 146 రోజు ల్లో సెంచరీ బాదాడు. ఇక అంతర్జాతీ య టీ20ల్లో సెంచరీ చేసిన ఎనిమిదో భారత ఆటగాడిగా యశస్వి మరో రికార్డు నెలకొల్పాడు. ఈ జాబితాలో యశస్వి కంటే ముందు సురేష్ రైనా, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, దీపక్ హుడా, శుబ్‌మన్ గిల్ ఉన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com